స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక 165 *** హైదరాబాద్ సోమవారం 25-6-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

పాదుపు మేలురకమునకు దయచేయండి.
అగ్బర్ బ్రదర్స్
బెక్స్‌టోరియం
చీరెలు : సిల్క్, నైలాన్, నూలు, క్రేప్.
సూటింగులు: ఉలెన్, కాటన్, రేయాన్.
షర్టింగులు : పెరిలైన్, సిల్క్, నైలాన్, రేయాన్, బస్కీ
అబిడ్స్ రోడ్, ఫోన్: 85418 హైదరాబాద్.

హుగ్లీ నదిపై నూతన వంతెన

సాంకేతిక పరిశీలనకు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, జూన్ 24

కలకత్తా నగరంలో హుగ్లీ నదిపై మరోవంతెన నిర్మాణాన్ని గూర్చి సాంకేతిక పరిశీలనకు ఆర్థిక సహాయాన్నందజేయుటకు ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. బ్యాంకు యిచ్చునహాయం కన్నా మించిన ఖర్చులను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ సమగ్ర కౌలుదారీ చట్టము

రూపొందించుటకు ప్రభుత్వం తలంపు: అసాధారణ గజెట్‌లో బిల్లు ప్రకటన

హైదరాబాద్, జూన్ 24

భూస్వాములు, కౌలుదార్ల సంబంధాలను క్రమబద్ధం చేయుటకు రక్షిత కౌలుదార్లకు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ సమగ్ర కౌలుదారీ చట్టము ప్రవేశపెట్టుటకు ఉద్దేశింపబడింది.

నిన్న ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడ్డ చట్టం యొక్క ఉద్దేశము, సారాంశ ప్రకారము ప్రభుత్వం రాష్ట్రమంతటికీ సమగ్ర శాసనాన్ని రూపొందించ తలపెట్టిందని తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రములో వాలుగు చట్టములు అమలులోఉన్నవి. తెలంగాణ ప్రాంతంలో తెలంగాణా కౌలుదారీ, వ్యవసాయభూములచట్టం 1950, ఆంధ్రప్రాంతంలో ఆంధ్రకౌలుదారీ చట్టం 1956, మద్రాసు నుండి 1960 ఏప్రిల్ లో ఆంధ్రకుమార్పబడిన ప్రాంతంలో మద్రాసు కౌలుదారీ చట్టాలు రెండు యిపుడు అమలుపరచబడుచున్నవి.

కౌలుదారు భూస్వామికిచ్చు కౌలు, కౌలు కనీసవ్యవధి, కౌలుకు తీసుకొను భూమి పరిమితి, రక్షిత ఇతర తత్సంబంధిత విషయాలలో కౌలుదార్లకు కొన్ని ప్రత్యేక హక్కులు నూతన బిల్లులో ఉన్నాయి.

జాబితా జ్యాపకాలు [illegible] ధారాలనుండి సాగుచేయబడు భూమి గరిష్ఠ కౌలు పంటలో 25 శాతము జాబితా ద్వారా సాగు చేయు నట్టి భూములపై యితర మెట్టభూములపై పంటలో 20 శాతం ఉండాలని నిర్ణయించబడింది.

ఇకముందు కౌలు ఖరారునామా రీ సంవత్సరాలకు తక్కువ ఉండగూడదని, 6 సంవత్సరాల తరువాత తిరిగి అంతేకాలానికి కౌలును పొడిగించుకొనే విధంగా బిల్లులో ఉంది. కాని భూస్వామి స్వంత వ్యవసాయం పెట్టదలచిన లేక కౌలుదారు తన హక్కును వదులుకొనిన యీ నిబంధన వర్తించదు. కౌలుకాలంలో కౌలుదారు కౌలును చెల్లించకున్న లేక ఇతరులకు కౌలుకు యిచ్చిన లేక యితరత్రా ఆస్తికి నష్టం కలిగించిన భూస్వామి కౌలును రద్దు పరచుటకు నూతన బిల్లులో అవకాశము కల్పించబడింది.

కొన్ని పరతులక్రింద భూమి పట్టా రక్షిత కౌలుదార్లకుమార్పుచేయుఅవకాశం గూడ నూతనచట్టంలో ఉంది

నేడే శాసనసభనుండి మండలికి 10 మంది యెన్నిక

హైద్రాబాద్, జూన్ 24

ఆంధ్రప్రదేశ్ శాసన సభనుండి మండలికి శాసనసభనుండి ప్రతినిధులను యెన్నుకొనేందుకై రేపు శాసన సభ్యులు సమావేశమవుతున్నారు. 6 గురు కాంగ్రెసు అభ్యర్థులతోపాటు మొత్తం 18 గురు పోటీలోఉన్నారు. 10స్థానాలకు ఆరుగు రేపటి యెన్నికలకై లెజిస్లేటివ్ సెక్రటేరియెట్ భవనములో శాసన సభ్యులు సమావేశమవుతారు.

ఎవరెస్టు శిఖరారోహణ బృందం ఢిల్లీకాక

న్యూఢిల్లీ, జూన్ 24

ఎవరెస్టు శిఖరారోహణకు ప్రయత్నించిన [illegible] బృందం ప్రత్యేక విమానంలో ఖట్మాండు నుండి నేడు న్యూఢిల్లీకి వచ్చింది. పాలంవిమానాశ్రయంలో శ్రీ ఎస్. ఎస్. భేరా తదితరులు స్వాగతం చెప్పారు. శిఖరారోహణ బృందానికి రేపు ప్రధాని శ్రీ నెహ్రూ యెల్లుండి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విందు చేస్తారు.

ఎల్.ఎల్.బి. పరీక్షలో ఆంధ్రునకు ద్వితీయ స్థానం

బొంబాయి, జూన్ 24

బొంబాయివిశ్వవిద్యాలయ ఎల్-ఎల్-బి- పరీక్షలో రత్నాకర్ రాజే అను నొక ఆంధ్ర విద్యార్థి ద్వితీయస్థానం పొందాడని ఆంధ్రుల జాతీయ సంఘ బొంబాయిశాఖ ప్రకటించింది- ఎల్-ఎల్-బి- ఫైనల్ పరీక్షా ఫలితాలు మొన్ననే ప్రకటించారు-

నెహ్రూ జీవితకాలంలోనే భారత, చైనా వివాద పరిష్కారం

జరుగకున్నచో తీవ్రపరిణామాలు

కలగవచ్చని జయప్రకాశ్ అభిప్రాయం

పాట్నా, జూన్ 24

చైనా-భారత సరిహద్దు వివాద పరిష్కారానికి యుద్ధమునకు దిగు నంతటి ఆవేశము మరొకటుండబోదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ అభిప్రాయపడ్డారు-

చైనా-భారత సరిహద్దు వివాదములో ముందెన్నడూ బలప్రయోగానికి దిగలేదని శ్రీ నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయంలో ఆయన యేకీభవించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విర్న్ యిచట విలేకరుల సమావేశములో ప్రసంగిస్తూ నెహ్రూ జీవిత కాలంలో యీవివాదం పరిష్కారం కావాలని అలాగాకున్న భవిష్యత్తులో తీవ్ర పరిణామం కలిగే ప్రమాదముందని అన్నారు.

హరియాణాలో పంజాబు విశ్వ విద్యాలయం

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభం

పాటియాలా, జూన్ 24

పాటియాలాలో [illegible] విశ్వవిద్యాలయానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

భాషాపేరున స్థాపింపబడ్డ మొట్టమొదటి విశ్వవిద్యాలయ మయిన ఇది కేవలం పంజాబీలకే పరిమితం కారాదని రాష్ట్రపతి ఆశించారు. పంజాబీ భాషా వికాసము విజ్ఞాన శాస్త్రాలు, హ్యూమానిటీస్ ఉన్నత విద్య, పరిశోధనల అభివృద్ధి పంజాబీ విశ్వవిద్యాలయ ఆశయాలని. దేశ స్వాతంత్ర్యోద్యమానికి పారిశ్రామికీకరణకు ప్రముఖపాత్ర వహించిన పంజాబీల సేవలు యిపుడు యింకా మిక్కిలి అవసరమని, స్వల్ప వివాదాలలో మనశక్తులను వ్యర్థపుచ్చక జాతీయాభివృద్ధికి కృషిచేయాలని విద్యా సంస్థలను రాజకీయాలకు, మతతత్వాలకు అతీతంగా ఉంచాలని డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

"విద్యార్థులను తీర్చిదిద్దునది ఉపాధ్యాయులని తెలిసి గూడ యింకా అతని నిజస్థాయిని గమనించినట్లులేదు, జాతీయసమైక్యత, యెదుటగల సమస్యల శాంతియుత పరిష్కారాలను గూర్చి మాట్లాడినంత మాత్రాన సరిపోదు. వాటినిద్ధాంతాలను అర్థము చేసుకుని ఆచరించాలి- ఉపాధ్యాయులు సత్ప్రవర్తన గలిగి విద్యార్థులకు ఆదర్శవంతులు కావాలి. మనము మనం కట్టుబాటు చేసుకొనుటవల్లే సత్ప్రవర్తన అలవడుతుంది. అందులోనే గొప్పతనముంది" అని డా॥ రాధాకృష్ణన్ చెప్పారు.

నూతన విశ్వవిద్యాలయం పరస్పర ప్రేమ సౌభ్రాతృత్వాలతో మెలగుచు సహకార జీవనాన్ని సృష్టించగల విద్యార్థులను తయారు చేయాలని రాష్ట్రపతి ఆశించారు.

భారత-నేపాల్ సరిహద్దు సంఘటనలు

రెండు దేశాల అధికారులచే విచారణకు భారతదేశం అంగీకారం

ఖాట్మండు, జూన్ 24

భారత-నేపాల్ సరిహద్దులో యీమధ్య జరిగిన సంఘటనలను భారత-నేపాల్ అధికారులు కలిసి విచారించాలని నేపాల్ ప్రభుత్వము చేసిన సూచనకు భారత ప్రభుత్వము అంగీకరించిందని నేపాల్ రేడియో నిన్న ప్రకటించింది

నేపాల్ దేశానికి చెందిన బీరగంజ్, సప్తారి జిల్లాలలోని చౌకీలపై భారతదేశమునుండి వచ్చిన నేపాల్ ప్రభుత్వ వ్యక్తి లేకులు దాడిజరిపారని ఆట్టి దాడులనుగూర్చి సమష్టిగా విచారణ జరుపాలని నేపాల్ ప్రభుత్వము సూచించింది

వెంకటస్వామిశెట్టి బంగారు పతకం

హైద్రాబాదు జూన్ 24

కర్నూలు మెడికల్ కాలేజీలో జరిగే యం. బి. బి. ఎస్. ఆఖరు సంవత్సరపు పరీక్షల సర్జరీ సబ్జెక్టుకు ఎక్కువ మార్కులు సంపాదించిన ఉత్తమ విద్యార్థికి వెంకటస్వామిశెట్టి బంగారు పతకం బహూకరించబడుతుంది.

40 కోట్ల విలువగల దొంగ వ్యాపారవస్తువులు

గత సంవత్సరం స్వాధీన పరచుకోబడినవని అడ్మినిస్ట్రేటివ్ విజిలెన్సు డివిజన్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 24

1961లో విదేశీమారక నిబంధనల ఉల్లంఘన క్రింద 1,941 కేసులు నమోదైనవని బంగారము కరెన్సీ తదితర దొంగ సరుకులు దాదాపు రు. 40కోట్ల విలువగలవి కస్టమ్స్ అధికారులు వశపరచుకున్నారని అడ్మినిస్ట్రేటివ్ విజిలెన్సు డివిజన్ నివేదికలో వెల్లడించబడింది.

విదేశీమారక నిబంధనల నతిక్రమించినందుకు రు. 10,88,,911 అపరాధ శుల్కం వసూలు చేయబడింది.

1931లో కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖ రు. 40,54,626 అదనముగా తెల్లించినట్టి 1842 కేసులు గూడ గుర్తింపబడినవి.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, అంచనాల కమిటీ నివేదికలలో పేర్కొనబడిన అవకతవకలనుగూర్చి నిజస్థితిని తెలుసుకొనేందుకు విజిలెన్సు డివిజన్ నివేదికలను క్షుణ్ణముగా పరిశీలించింది పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలో పేర్కొన్న 114 కేసులు అనితి సంకరభూలమైనవాయున్నా వేర్వేరనుగొనుటకు వివిధ మంత్రిత్వాల కంపబడినవి.

[illegible] మంత్రిత్వాలు, శాఖలుచేయు కృషిని పర్యవేక్షిస్తూ అడ్మినిస్ట్రేటివ్ విజిలెన్సు డివిజన్ మార్గదర్శకత్వం వహిస్తుంది. విజిలెన్సు డివిజన్ వార్షిక నివేదికలో వ్యాయశాఖ అభివృద్ధికై తీసుకోబడిన చర్యలు గూడా పేర్కొనబడినవి.

బ్రహ్మపుత్రలో వరదలు

డిబ్రూగర్, జూన్ 24

బ్రహ్మపుత్రానది నీటిమట్టం ప్రమాద స్థాయికన్నా 21 అంగుళాలు మించింది నిన్నటినుండి ప్రతి గంటకు పావు అంగుళం కొన్నన నీటిమట్టం పెరుగుచున్నది. డిబ్రూగర్, లారుచా, జమీరా (డిబ్రూగర్ సబ్ డివిజన్)కు చెందిన 81 గ్రామాలు వరదలకు గురైనవి. 40 చదరపు మైళ్ళ యీ ప్రాంతములో 500 కుటుంబాలు నిర్వాసితమైనవి. మోహన్‌ఘాట్, ఉత్తర అమోలా పట్టీలకు వీపరీత నష్టము కలిగింది. నాదిహింగ్, బురిధిహింగ్, సెస్సా నదుల్లో గూడా వరదలవచ్చి నట్లు సమాచార మందింది.

పాక్ నేషనల్ అసెంబ్లీలో డెమోక్రాటిక్ వర్గము

నాయకుడుగా మొహమ్మద్ అలీ యెన్నిక

రావల్పిండి, జూన్ 24

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ డెమోక్రాటిక్ వర్గ నాయకత్వానికి విదేశీ వ్యవహారాలమంత్రి మొహమ్మద్ అలీ పక్షగీనముగా యెన్నుకోబడ్డాడు. ఈ వర్గానికి 41 మంది సభ్యులు యుండని మొహమ్మద్ అలీ ఇంతకుముందు ప్రకటించారు కాని సమావేశంలో 33గురే పాల్గొన్నారు.

ప్రపంచ బాక్సింగ్ టైటిల్ బెర్లిన్, జూన్ 24

ప్రపంచ లైట్-హెవీ వెయిట్ బాక్సింగ్ టైటిల్‌ను అమెరికాకు చెందిన హెవీవెయిట్ జాన్‌సన్ తిరిగి నిలబెట్టుకున్నాడు. జాన్‌సన్ పశ్చిమజర్మనీకి చెందిన గుస్టావ్ స్కాల్ జీను ఓడించాడు.

ఆదిలాబాదు మున్సిపాలిటీకి శ్రీ ఉనుర్ ఖాన్ ఎన్నిక

హైద్రాబాద్, జూన్ 24

ఆదిలాబాదుకు చెందిన శ్రీ ఉనుర్ ఖాన్ స్థానిక సిటీ మున్సిపాలిటీకి సభ్యుడుగా యెన్నికైనట్లు ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

శ్రీ సంజీవయ్యకు గవర్నర్ విందు

హైద్రాబాద్, జూన్ 24

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథన్ సర్దార్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య గౌరవార్థం నేడు విందు జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.సంజీవరెడ్డి, మంత్రివర్గ సభ్యులు, మాజీ మంత్రులు, శాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, అధికార అనధికార ప్రముఖులు పలువురు యీ విందులో పాల్గొన్నారు

పి. టి. ఐ. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షతకు నాయర్ యెన్నిక

బొంబాయి, జూన్ 24

పి- టి- ఐ- డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా ఫ్రీ ప్రెస్ జర్నల్ సంపాదకుడు శ్రీ పి- బి- నాయర్ యేకగ్రీవముగా యెన్నికయ్యాడు. శ్రీ నాయర్ భారతీయ, తూర్పు దేశాల వార్తాపత్రికల సంఘాధ్యక్షులుగా గూడ యున్నారు. ఇంతవరకు శ్రీ పి- సి- పాల్ పి- టి- ఐ- డైరెక్టర్ల బోర్డు అధ్యక్షు[illegible]

కొల్హాపూర్‌లో ప్రజల ప్రదర్శనలు

46 గురికి గాయాలు 60 మంది అరెస్టు

కొల్హాపూర్, జూన్ 24

కొల్హాపూర్ సాహూ మహారాజ్ నాగపూర్ యొక్క రాజకుమార్ దిలీప్ సింగ్ రాజెస్ తన కుమారునిగా మన్నారనునిగాను స్వీకరించినందుకు వ్యతిరేకంగా కొల్హాపూర్ పట్టణ ప్రజలు ప్రదర్శనల జరుపగా వారిని చెదరగొట్టుటకు 62 కాల్పులాయువు షెల్‌లపోలీసులు వేడు ప్రయోగించారు

ప్రదర్శకుల చెదరగొట్టడములో 40మంది పోలీసులు గాయపడినారు- వీరిలో జిల్లాపోలీసు సూపరింటెండెంటు మరో ఆరుగురు పోలీసు అధికారులు కలరు. ప్రదర్శకులు పోలీసులపై రాళ్లురువ్వారు- కాల్పులాయు ప్రయోగంవల్ల ప్రజలలో ఆరుగురు గాయపడినారు- వారు ప్రభుత్వసివిల్ ఆస్పత్రిలో చేర్పబడినారు- ఈ సందర్భంలో పోలీసులు 60 మంది నిరెస్టుచేశారు-

మహారాజాగ్రొత్తభవనంవద్ద ప్రజలు ఒక పోలీస్ శకటానికి నిప్పుటించి కాలబెట్టారట- కొల్హాపూర్ పట్టణ ప్రజల కమిటీ ఇచ్చిన విలువును అనుసరించి నేడు దుకాణాలు హోటళ్ళన్నీ మూసివేయబడినవి. సినిమా థియేటర్లు మున్సిపల్ ట్రాన్స్‌పోర్టు బస్సులు గూడా ఈ రోజు జరుపబడిన హర్తాళంలో పాల్గొన్నవి. కీర్తిశేషుడు రాజారామ్ మహారాజ్ భార్య రాణి విజయమాల నాయకత్వములో పెద్ద ఊరేగింపు కొల్హాపూర్ ప్రస్తుత మహారాజ్ వద్దకు వెళ్ళి రాజారామ్ మహారాజ్ కూతురు పద్మరాజే కదంబాదేకొడుకునువారసునిగా స్వీకరించవలసిందిగా కోరుటకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపింది. కాని ఈ ప్రతినిధి వర్గము కోర్కెను అతను నిరాకరించాడు-

శ్రీ దామోదరం సంజీవయ్య ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, జూన్ 24

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య యీ నెల 25 వ తేదీ సాయంత్రం ఢిల్లీ వెళ్లుతారు.

ప్రాంతీయ కమిటీ చైర్మెన్ గా శ్రీ హయగ్రీవాచారి ఎన్నిక

ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతుల అభినందనలు

హైద్రాబాద్, జూన్ 24

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ చైర్మెన్‌గా శ్రీ టి. హయగ్రీవాచారి ఎం. ఎల్. ఏ. ఏకగ్రీవంగా ఎన్నికయినారు. వీరిపేరు లఘు పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రతిపాదించగా శ్రీ వెంగళరావు బలపరచారు.

శాశ్వత చైర్మన్ ఎన్నికకై రాష్ట్ర గవర్నరే తాత్కాలిక చైర్మెన్‌గా నియమింపబడిన ఎం. ఎ. రషీద్ ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. అసెంబ్లీ హాలులో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణా ప్రాంత లెజిస్లేటర్లు హాజరయినారు.

లఘు పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ హయగ్రీవాచారి పేరు ప్రతిపాదించగా శ్రీ వెంగళరావు బలపరచారు. మరో పేరు ఈ స్థానానికి ఎవరూ ప్రతిపాదించలేదు కావున శ్రీ హయగ్రీవాచారి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. చైర్మెన్‌గా ఎన్నికయిన శ్రీ హయగ్రీవాచారిని అభినందిస్తూ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, పానుదేవనాయక్, ఆరికి రామస్వామి రామచంద్రరావు కళ్యాణి, కె. నీలయ్య గుప్త, కె.ఎల్. నరసింహారావు, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఎం. వెంకటేశ్వర[illegible] నరసింహారెడ్డి, కె. మల్లారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ప్రాంతీయ కమిటీ జూలై 8 వ తేదీ సాయంత్రం పాలు గంటలకు సమావేశమవుతుంది. అప్పుడు వివిధ ఉపసంఘాలు ఎన్నుకోబడుతవి. ప్రభుత్వ ప్రకటన చేయబడిన తర్వాత డిప్యూటీ చైర్మెన్ ఎన్నిక జరుగుతుంది.

అసెంబ్లీ హాలునుండి హయగ్రీవాచారిగారు బయటికి రాగానే వారి కొరకు వేచి ఉన్న పలువురు బుత్రులు పుష్పమాలలతో అలంకరించారు

కరీంగంజ్‌కు వరదలవల్ల నష్టం

కరీంగంజ్, జూన్ 24

ఈమధ్య వచ్చిన వరదలవల్ల కరీంగంజ్ సబ్‌డివిజన్‌లో మూడువందలకు పైగా గ్రామాలు నష్టపడినవి- యీ గ్రామాలలో 75 శాతం పంట చెడిపోయింది. ఈ సబ్‌డివిజన్‌లో తెరకు పంటగూడా నష్టమైంది. వరదలలో చిక్కుకొని ఒకరు మరణించారు గూడా- కరీంగంజ్ పోలీస్ మోటార్ సర్వీస్ కళాశాల లాంజారు ట్రయిన్ సర్వీస్ శాశ్వతంగా నిలిపివేయబడింది-

కాన్పూర్ జిల్లాలో తోడేళ్ళ బాధ

కాన్పూర్, జూన్ 24

కొంత కాలంనుండి ఈ జిల్లాలో పెరిగిపోయిన తోడేళ్ల బాధను నివారించడానికై పెద్దపెట్టున ఉద్యమం ప్రారంభింపబడి ఐదు తోడేళ్లు చంపబడినవి-

ఈ జిల్లాలో ఇప్పటివరకు పదహారుగురు పిల్లల తోడేళ్ళు పొట్టబెట్టుకున్నవి జాదెపూర్, దాల్‌నగర్, హిర్దెపూర్, ప్రతాపూర్, తదితర గ్రామాలలో ప్రజలు తోడేళ్ళ భయానికి ఆరు బయటపండటాన్ని మానివేశారు.

కరీంగంజ్‌కు వరదలవల్ల నష్టం

కరీంగంజ్, జూన్ 24

ఈమధ్య వచ్చిన వరదలవల్ల కరీంగంజ్ సబ్‌డివిజన్‌లో మూడువందలకు పైగా గ్రామాలు నష్టపడినవి- యీ గ్రామాలలో 75 శాతం పంట చెడిపోయింది. ఈ సబ్‌డివిజన్‌లో తెరకు పంటగూడా నష్టమైంది. వరదలలో చిక్కుకొని ఒకరు మరణించారు గూడా- కరీంగంజ్ పోలీస్ మోటార్ సర్వీస్ కళాశాల లాంజారు ట్రయిన్ సర్వీస్ శాశ్వతంగా నిలిపివేయబడింది-

క్రొత్త రూపాయ నాణెములు

న్యూఢిల్లీ, జూన్ 24

రజతాంక నాణెముల వరుసలో క్రొత్త రూపాయ నాణెములు 1962 జూలై 2వ తేదీ నుండి రిజర్వు బ్యాంకాఫ్ ఇండియా యొక్క అన్ని ఆఫీసుల నుండి విడుదల చేయబడుతవి- ఈ నాణెము పూర్తిగా నికెలుతో తయారు చేయబడి పరిగ్రాములు బరువు ఉంటుంది- అనగా ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూపాయ నాణెముకన్న కొద్ది తేలిక అన్నమాట. ఈ క్రొత్త రూపాయలతో పాటు పాతవి గూడ చెలామణిలో ఉంటవి- ఈ రూపాయలు మింట్‌లలో తయారీ పెరిగినకొద్దీ అన్ని జిల్లా ట్రెజరీలు ఇతర కేంద్రాల నుండి సరఫరా కాగలవు.

ఎన్నికల పిటిషన్‌ల విచారణ

ఏకసభ్య ట్రిబ్యూనల్‌ల నియామకం

హైద్రాబాద్, జూన్ 24

రాష్ట్ర శాసనసభకు గోపాలరామలింగం ఎన్నికకు వ్యతిరేకంగా కందుకూరు [illegible] పెట్టుకున్న ఎలక్షన్ పిటిషన్ విచారణకు ఏకసభ్య ట్రిబ్యూనల్‌గా వరంగల్ జిల్లా సరియు సెషన్స్ జడ్జి మురారిరావు నియమింపబడినాడు. ఇదేవిధంగా మెదక్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కె. ఎస్. వ్యాస్ గారు బి. శ్రీనివాసరెడ్డి ఎన్నికకు వ్యతిరేకంగా ఎస్. రామయ్య పెట్టుకున్న ఎలక్షన్ పిటిషన్ విచారణకు నియమింపబడినారు. సంగారెడ్డిలో ఈ విచారణ జరుగుతుంది.

పశ్చిమ గోదావరి జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం. రామమూర్తి అజ్జారి బావినీడుకు వ్యతిరేకంగా కొండూరు కృష్ణారావు పెట్టుకున్న పిటిషన్ విచారణకు ఏకసభ్య ట్రిబ్యూనల్‌గా నియమింపబడినారు. ఆలంపూర్ నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు డి. మురళీధర్ రెడ్డి ఎన్నికకు వ్యతిరేకంగా పాగా పుల్లారెడ్డి పెట్టుకున్న పిటిషన్ విచారణకు నికింద్రాబాద్ సివిల్ కోర్టు సీనియర్ జడ్జి ఎస్. ఓబులరెడ్డి ఏకసభ్య ట్రిబ్యూనల్‌గా నియమింపబడినారు. ఈ విచారణ నికింద్రాబాద్‌లో జరుగుతుంది.

10 వేల ప్రభుత్వ ఉద్యోగుల ప్రదర్శనలు

వరంగల్, జూన్ 24

తమ బకాయిలు తీర్చుమని కోరుతూ నేటిమధ్యాహ్నం వరంగల్ వీధులలో పదివేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఊరేగింపు తీశారు.

వీరు ప్రభుత్వం గృహనిర్మాణానికి చేసే వరకు ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వాలని ఉద్యోగుల ఇబ్బందులు నివారణకు సంప్రదింపుల వ్యవస్థను ఏర్పరచాలని మినిస్టీరియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు వ్యతిరేకంగా ప్రభుత్వం చర్య తీసుకోవడాన్ని మానాలని కోరారు.

కారు ప్రమాదంలో ఒకరిమృతి

హైద్రాబాద్, జూన్ 24

ఇక్కడికి 8 మైళ్ళ దూరములో హైద్రాబాద్, విజయవాడ రోడ్డుపై జరిగిన మోటారుకారు ప్రమాదంలో ఒకరు చనిపోయారు; ముగ్గురు గాయపడినారు- విజయవాడ నుండి ఈ కార్ హైద్రాబాదుకు వస్తుండగా హయాత్‌నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినదిలోగల గుడివాడ అప్పారావు అనే చనిపోయాడు. గాయపడిన మిగతావారు ఉస్మానియాఆస్పత్రిలో చేర్చబడినారు

లావోస్‌లో యుద్ధ విరమణ

వియంటియేన్, జూన్ 24

లావోస్‌లో నిన్న శాంతిపరంగా మిశ్రమ ప్రభుత్వాన్ని యేర్పాటు చేసిన తర్వాత నేడు లావోస్ అంతట యుద్ధ విరమణ ప్రకటించబడింది. ఈ ప్రకటన స్థానిక సమయం ప్రకారం మధ్యాహ్నం నుండి అమల్లోకి వస్తుంది.

గ్రామ కాంగ్రెస్ కమిటీల పునరుద్ధరణకు నిర్ణయం

ఇకనుండి హైద్రాబాద్-నికింద్రాబాద్‌లకు ఒకే కాంగ్రెస్ కమిటి

హైద్రాబాద్, జూన్ 24

హైద్రాబాద్ నగర కాంగ్రెస్ కమిటీలో నికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీని విలీనం చేయడానికి మరికొన్ని వ్యవస్థా సంబంధమైన మార్పులకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయం తీసుకున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి శ్రీ కొట్టాపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి, మంత్రి మండలి, ఇతర సభ్యులు హాజరయినారు. హైద్రాబాద్, నికింద్రాబాద్ జంటనగరాలు విలీనం చేయబడి ఒకే కార్పొరేషన్ క్రిందికి వచ్చినందున నికింద్రాబాద్ డి. సి. సి. హైద్రాబాద్ కాంగ్రెస్ కమిటీలో విలీనం చేయడానికి నిర్ణయం జరిగింది. ఎ- సి- సి- సి- కార్యవర్గం గ్రామ కాంగ్రెస్ కమిటీలను పునరుద్ధరించడానికి నిర్ణయించింది. ప్రతి గ్రామ కాంగ్రెస్ కమిటీలో కనీసం 78 మంది సభ్యులుండాలి. ఇదేవిధంగా సమితి కాంగ్రెస్ కమిటీలు ఏర్పరచబడుతవి. ఇక మండల కాంగ్రెస్ కమిటీలు ఉండవు

ఇంకా ఎ. సి. సి. సి. కార్యవర్గం హైద్రాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సమావేశాల నిర్వహణకై నిబంధనలు ఆమోదించింది-

ఎ.ఐ.ఆర్. గ్రామస్తుల కార్యక్రమ సలహా సంఘం

న్యూఢిల్లీ, జూన్ 24

హైద్రాబాద్: విజయవాడ రేడియో స్టేషన్‌ల సంయుక్త గ్రామీణ కార్యక్రమ సలహా కమిటీ సభ్యులుగా శ్రీమతి కె. రామసుబ్బమ్మ ఎం.ఎల్.సి. ఎస్.ఎ.పి. ప్రసాద్, శ్రీ కాని వెంకట రత్నం ఎం. ఎల్. ఎ. నియమింపబడినారు.

రు. 8.51 లక్షల బోనస్

ఎర్నాకులం, జూన్ 24

ప్రభుత్వ ఆధ్వర్యాన నడుపబడే తిరువాన్కూర్‌లోని ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ తన 1961 వార్షిక ఆదాయంలో పదిహేను శాతం ఉద్యోగులకు బోనస్‌గా పంచింది- ఈ మొత్తం రు- 8.51 లక్షలుంటుంది- 1960 లో ఈ సంస్థ రు- 8.99 లక్షల బోనస్‌గా పంచింది-

బి.ఇ; ఎం.ఎ;ఎం.ఎస్.సి. ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 24

ఉస్మానియా బి ఇ; ఎం. ఏ. పొలిటికల్ సైన్సు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, స్టాటిస్టిక్స్, ఎం ఎస్.సి. స్టాటిస్టిక్సు [ప్రిలియస్, ఫైనల్], ఎం.ఏ. ఎకనామిక్స్ (ఫైనల్), ఎం.ఎస్.సి. జియాలజీ (ప్రిలియస్) ఫలితాలు జూన్ 26 పత్రికలో ప్రచురించబడును.

నూతన మైన
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్‌కు సంప్రదించండి

మంచి సువాసనగల రుచికి
లంసా చాకొలేట్ టీ
లాసా స్పెషల్ టీ
ఎల్లప్పుడు ఉపయోగించండి
అన్ని షాపులలోను దొరుకును
చైనా నీలగిరి టీ ఎంపోరియం
మొఘంజాహి మార్కెట్, హైద్రాబాద్.
(New Standard)

బాలలకు స్వర్గం

స్వేచ్ఛగా విహరించడానికి కొత్తరకం పార్కు

హేంబర్గు (డాడ్), జూన్ 24

కోటలు, పాకలు, పచ్చ పట్టులు పిల్లలాడుకునే స్థలాలు వీటికి బాలల మనస్తత్వంపై ప్రభావముంటుంది. అంటే ఇవన్నీ బాలలకు ఆనందాన్నిచ్చి, ఊహా స్వేచ్ఛనిస్తూ వారిలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది పిల్లల మనస్తత్వముపై ఆటస్థలాలకుగల ప్రభావం ప్రముఖవిద్యావేత్తలు స్విస్జోజా, పెస్టాలోజ్జి ఆగస్టు హెర్మన్ ఫ్రాంక్ మున్నగువారు గుర్తించారు నిర్వంధం పిల్లలకు పనికిరాదు. చీకటి గుయ్యారంలో ఉండే పిల్లలకు ఆటవిడుపు ఉండాలి పిల్లలకోడ్లమీద ఆడుతుంటే ప్రమాదాలు జరగవచ్చు. పైగా ఆధునిక విద్యావిధానం, శిక్షణాస్మృతి, సాంఘిక నీతి ఇవాదులు బాలలకు కీడు సౌకర్యాలత్యవసరమని గుర్తించాయి

1958 లో హేంబర్గులో అంతర్జాతీయ ఉద్యానవన కృషి ప్రదర్శన జరుగుతుంది ప్రదర్శన నిర్వాహకులు బాలల పర్యవేక్షణలో ఆడుకునే చక్కటి వసతి కల్పించారు హేంబర్గు నగరపు పురాతనపు గోడ వొకదానిలో కొన్ని మార్పులు చేసి పిల్లలు ఆడుకుంటానికి వీలుగా రూపొందించారు నిర్మాణ ఫణిత బాలలవిద్యా, మానసిక విషయాల కనుగుణంగా ఉంటుంది పైగా చూడానికి ఎంతో సుందరంగాను ఉంటుంది. బాలల ఉద్యానవనం విస్తీర్ణం సుమారు 4000 చ అడుగులు ఇందు పిల్లలు గుజ్జన గూళ్ళు ఆడుకుంటానికి బొమ్మగుర్లు కూడా ఒకటి ఇంకా బంతి ఆడుకుంటానికి, రెడుగుడు వంటి ఆటలు ఆడుకొంటానికి వసతులున్నాయి. ఇదిగాక బాలలు నటనా కౌశలం ప్రదర్శించడానికి బాహ్య నాటక రంగం ఒకదానిని నిర్మించారు. ఒక మూల బొమ్మల కొలువు కూడా ఏర్పాటుచేశారు కొండలు, చిట్టలు చలువరాతి గుట్ట నీటి మర అన్నీ అమర్చి పెట్టారు. ఆత్యద్భుతాతన విధానాల్లో నిర్మింపబడ్డ దృశ్యాలతో ఆ యాటస్థలము అలరారుచున్నది. దీనిని మ్యూయార్కు నివాసి దీని ఆరాన్ నిర్మించారు

పిల్లలు మనస్సులలో ఏవో ఊహలు కల్పించుకొంటూ ఉంటారు- ఇందుకుగాను వారికి సంపూర్ణ స్వేచ్ఛ కావాలి. వారిఊహలకు సంపూర్ణ స్వేచ్ఛ నివ్వడానికి వలసిన వసతులు అందుబాటులో ఉండేటట్లు చేయాలని విద్యావేత్తలు, మానసిక వేత్తలు తహతహలాడుతున్నారు. ఇందుకుగాను ఆటస్థలంలో [illegible] ఏనుగులు, అత్యద్భుతాతన దృశ్యాలు, శిల్పాలు నిర్మించారు- అంతర్జాతీయ ఉద్యానవన ప్రదర్శన సందర్భములో ప్రకటించిన చిన్నపుస్తకములో యీ ఆటస్థలం గూర్చి గెర్హార్డు అయిక్ ప్రత్యేకంగా పేర్కొన్నారు- ఆధునిక ఆట సామగ్రి పిల్లలు మనస్సుని విస్తరింప జేయడానికి వీలు కలిగిస్తుందన్నారు- పిల్లలకు "కీ"యిస్తే తిరిగే ఆట సామగ్రి అంటే మొదట యిష్టంచూపించినా క్రమేణా అది తగ్గిపోతుందనుకూడా ఆయనఅన్నారు-

అంతర్జాతీయ ఉద్యానవన ప్రదర్శన లక్ష్యంకూడా బాలక్రీడా రంగాల్ని రూపొందించడంలో గల ఇటీవలి మార్పులను ప్రదర్శించడమే- వీరు అత్యద్భుతాతన ఆట సామగ్రిని, అన్ని పరంజామాలతోను, ఉన్న ఆడుకునే దృశ్యాలు ప్రదర్శిస్తారు- బాలలక్రీడా రంగ పథక రచనలలో వేగాప్పు మార్పులు తీసుకువస్తున్నారు. యీ మార్పులన్నీ "బాలల విముక్తి" చేయడానికని భావిస్తున్నారు. విద్యా రంగంలో నేడు అనేక అవతవకలున్నాయి- ఏదో కట్టడం చేసి పరీక్షలలో కృతార్థులవడం, నవనాగరికత తెచ్చిపెట్టిన సమస్యల్ని తట్టుకోవడానికి తాపత్రయాలు- ఇవన్నీ విద్యావేత్తల్ని కలవరపెడుతూనేఉన్నాయి- ఇటువంటప్పుడు బాలలకు ప్రక్రమమునకు క్రీడారంగాలు లేకపోతే ఆధునిక సాంఘిక వ్యవస్థ దెబ్బతింటుంది. ఈ సమస్యలకు జవాబుగా అంతర్జాతీయ ఉద్యానవన ప్రదర్శన నిర్వాహకులు వారి ప్రయత్నాల్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక వ్యవస్థలో ప్రదర్శిస్తున్నారు. ఆటలు, క్రీడలకు సంబంధించిన మానసిక ప్రవృత్తులను గూర్చి విద్యావేత్తలలో చర్చల ద్వారా కొంత మార్పు తీసుకరావడానికి హేంబర్గు ప్రదర్శన మార్గదర్శి కావచ్చును. (యు.సి ఎస్.)

తృతీయ ప్రణాళికలో కొబ్బరి తోటలకు తగు ప్రోత్సాహం

యివ్వబడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, జూన్ 24

తృతీయపంచవర్ష ప్రణాళికాకాలములో కొబ్బరితోటల అభివృద్ధికి తగినంత ప్రోత్సాహం యిచ్చి సహాయం చేయటం జరుగుతుందని వ్యవసాయ శాఖఅధికారప్రతినిధివల్ల తెలుస్తున్నది. కొబ్బరితోటల పెంపకమునకు నిరేశించిన అభివృద్ధిపథకం అమలుకై సమీకృతప్రచారం చేయుటకు అవసరమైన పరిశోధనలు జరుగుచున్నాయని ఆయన చెప్పారు కొన్నిచోట్ల కొబ్బరి తోటలకు వచ్చే మొక్కల రోగాలు మొదలైనవాటిని నిరోధించ జరుపులోకి తేవడానికి తగు నివారణ మార్గాలు అన్వేషించబడుతున్నాయని అధికార ప్రతినిధి వివరించారు

రాష్ట్రంలోనిఉభయగోదావరి జిల్లాలలోని సామర్లకోట, అంబాజీపేట నర్సాపురంలోని శ్రీకాకుళం జిల్లాలోని సోంపేటలోను కొబ్బరితోటలు విరివిగా పెంచబడుతున్నాయనిఆయన పేర్కొన్నారు.

అలహాబాద్ పైకు స్వానుభవం:-

చేపల పెంపకం ద్వారా అధికలాభాలు

దొంగతనంగా చేపలు పట్టేవాళ్లు

తన గ్రామానికి కొన్ని సార్లు వచ్చి వెళ్లడం వల్ల పురాతన గ్రామానికి చెందిన జలీల్ అహమ్మద్‌కు ఏంతో ప్రయోజనం కలిగింది.

అల్లాహాబాదు 28 మైళ్ల దూరంలో లాలిహార్ బ్లాక్‌కు చెందిన జలీల్ అహమ్మద్ గ్రామనాయకులలో ఒకరు. ఈయన ఇతరులతో పాటు పరిసర గ్రామాలనుంచి వచ్చి దొంగతనంగా చేపలపట్టేవాళ్లను వ్యతిరేకించారు. అటువంటి ప్రయత్నాలన్నీ విఫలమైన మీద ట వాళ్లు ఆయనకు చేపలు పెంచటం ఎంతలాభదాయకమో పెద్దకష్టంలేకుండా చేపలుపెంచి ఎలా డబ్బు సంపాదించుకోవచ్చునో వివరించారు. జలీల్ అహమ్మద్‌కు వాళ్ల మాటలు నచ్చాయి. అతనుటెంటనే గ్రామం సివాళ్లలో ఉన్న ఒక్కొక్కటి 3 ఎకరాలు విస్తీర్ణంకల రెండు చెరువులను సాలుకు రూ.25 లు రుసుము చెల్లించేపద్ధతి మీద కౌలుకు తీసుకొన్నారు. అందులో 20,000 లకు చేపలు వేసి పెంచారు. ఇదిజరిగింది 1960 అక్టోబరులో.

ఒక సంవత్సరంలో చేపలు పట్టడం ప్రారంభమైంది. 1961 సెప్టెంబరు నుంచి 1962 ఫిబ్రవరి మాసారంభం వరకు చేపల మూలంగా అతనికి రూ. 2,117 లు ఆదాయం వచ్చింది. అతను పెట్టుబడి పెట్టింది రూ. 200లు మాత్రమే. ఇంతగా లాభాలు వచ్చాయని అతను తోటి గ్రామస్థులెవ్వరికీ బహిరంగంగా చెప్పలేదు. చెప్తే వాళ్లుపోటీవచ్చి తన లాభాలు తగ్గుతాయని అతని భయం. ఆతనికి స్వసాయంయోగ్యమైన ఏకరాల భూమి ఉన్నది. స్వాసు పవాన్ని పురస్కరించుకొని వ్యవసాయంవల్లగానీ, తోటలపెంపకం వల్లగానీ వచ్చే లాభాలకంటే చేపల పెంపకం వల్ల ఎక్కువ. అదాయం వస్తుందని అతని ఉద్దేశం. పైగా ఇందులో కష్టంచాలా తక్కువ. వ్యవసాయంలోనూ, తోటల పెంపకంలోనూ నిరంతరంగా బోరెడన్ని పనులు చెయ్యవలసి ఉంది. కాని ఈ పనిలో అంతగా శ్రమపడ్డల్లా చిరుచేపలు [illegible] చెరువులో వేసి, పెద్దవయ్యాకవల వేసి పట్టుకోవడమే,

ఇల్లా సాధించిన విజయం వల్ల కలిగిన ప్రోత్సాహం ఫలితంగా జలీల్ అహమ్మద్ 1 న్నర ఎకరాల విస్తీర్ణంకల మరో చెరువుకవులుకు పుచ్చుకొన్నాడు. కాని అటుతర్వాత అగ్రామ ధాన్ ఆకవులు రద్దు చేసి ఇతర సభ్యుల ప్రోత్సాహంలో ఆ చెరువులో చేపలన్నీ పట్టించి రూ. 654 లకు అమ్మించారు. ఇల్లాచేయాడానికి పంచాయతీకి ఎంతవరకు అధికారం ఉన్నది అనే విషయంపై అభిప్రాయభేదాలేర్పడ్డాయి. వారి సంగతి ఎల్లావున్నా చేపలు పెరిగే చెరువుల మూలంగా తన వనరులను పెంపొందించుకొనవచ్చుననే అభిప్రాయం పంచాయతీకి ధృవపడింది. ఆ చెరువు మూలంగా అంతకుముందు వకరు పడాదికి రూ. 25 లు మాత్రమే. ఆదాయం వచ్చేది. కాని ఇప్పుడు దీనివల్ల అంతకు 26 రెట్ల ఆదాయం వస్తున్నది.

జలీల్ ఆహమ్మద్ రెండువిధాలైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. అవిఇవి: పంచాయితీకి చెరువులు ఒక్క సంవత్సరానికి మాత్రమే కవులుకు ఇచ్చే అధికారం వున్నది. చెరువు పూడిక తీసి లోతుచేయడం మొదలైనటువంటి శాశ్వత మరమ్మత్తులు అభివృద్ధులు చేయించడానికి ఈకవులు శాలపరిమితి ప్రోత్సాహకరంగాలేదు.

ప్రతి ఏడూ కొత్తగా నిలువచేయవలసిన అవసరంలేని రకం చిరుచేపల సేకరణ మరో ఇబ్బంది. ఈప్రాంతంలోని చెరువులలో కట్ట, రోహ ల, సైర్ అనే మూడు రకాల చేపలకు ఎక్కువ ప్రచారం ఉన్నది. అల్లాహాబాద్‌లోని మత్స్యపరిశ్రమ విస్తరణ విభాగంలో ఇండోనీషియా నుంచి తెప్పించిన మరో రకం చేపలు పెంచినచో అభివృద్ధి అగుచున్నదనియు అయన చెప్పారు.

రైల్వే మెయిల్ సర్విస్ వ్యానులు

ఏర్ కండిషన్ చేయబడాలని తంతి. తపాలా ఉద్యోగుల సంఘము సలహాసంఘం సిఫారసు

కలకత్తా, జూన్ 24

రైల్వే మెయిల్ సర్విస్ సిబ్బంది విశ్రాంతిలేకుండా 10, 12 గంటలు పని చేయాల్సి యుంటుంది గనుక రైల్వే మెయిల్ వ్యాన్‌లను ఏర్ కండిషన్ వ్యాన్లుగా మార్చుటను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని తంతి. తపాలాశాఖ ఉద్యోగుల సంఘము సలహా సంఘం సిఫారసు చేసింది. సంఘ సమావేశం నిన్న యిచట జరిగింది. కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం అధ్యక్షత వహించారు

ఈ విద్యా సంవత్సరం నుంచి 200 ఉచిత వేతనాలను ప్రతి సంవత్సరం తంతి, తపాలా శాఖోద్యోగుల పిల్లలకు. వారిపై నాధారపడి జీవించు సోదరులు మరియు చెల్లెళ్లకు ఇవ్వాలని పథకాన్ని సలహా సంఘ మామోదించింది ఉచిత వేతనం నాలుగేండ్ల పాటు యివ్వబడును పథకానికి ప్రతి సంవత్సరం ఒక లక్షరూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది కేంద్ర సంక్షేమ సంఘం దగ్గరయుండు నిధులనుండి యీయబడు యీ ఉపకార వేతనాలు సాంకేతిక విద్యనభ్యసించు వారికి యివ్వబడుతాయి.

రాష్ట్ర హౌయిజ్ సిబ్బంది సంఘ వార్షికోత్సవం

నూతన కార్యవర్గం

విజయవాడ, జూన్ 24

రాష్ట్ర హౌయిజ్ ఎంప్లాయీస్ యూనియన్ తృతీయ వార్షిక మహాసభలు ఈనెల-16,17 తేదీలలో [illegible] హనుమంతరాయ గ్రంథాలయంలో విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాల రావు అధ్యక్షతన జరిగాయి. ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం సభలను ప్రారంభించారు శ్రీయుతులు వావిలాల, బి. ధర్మభిక్షం, వెల్లంకి విశ్వేశ్వరరావు జోస్యభట్ల, అత్తలూరి విశ్వేశ్వరరావు ప్రభృతులు సభలో ప్రసంగించారు సభలో యూనియన్ కార్యదర్శి వార్షిక నివేదిక చదివారు. తరువాత ఈక్రింది నిర్ణయాలు తీసుకోబడినాయి:

20 జులై 1962 సమ్మె దినముగా నిర్ణయిస్తూ ప్రధాన కార్యదర్శిని అందుకు తగు అవసరమయిన చర్యలు తీసుకోవాలని అధికారమిస్తూ నిర్ణయించడమయినది.

కార్యవర్గము: అధ్యక్షులు శ్రీ బి. ధర్మభిక్షం. ఉపాధ్యక్షులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు: శ్రీ కె. వెంకట్రామరెడ్డి శ్రీ వి. లక్ష్మీదాస్. జాయింట్ సెక్రటరీలు: శ్రీ వి హనుమంతరావు శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి, కార్యదర్శులు: శ్రీ వి. సూర్యనారాయణ, శ్రీఎస్. విశ్వనాథం, శ్రీఎస్ వి సుబ్బారావు. కోశాధికారి: యం బాలయ్య కార్యవర్గ సభ్యులు:- శ్రీ కాకుళం: శ్రీ వేణుగోపాలరావు విశాఖ: రంగరాజు, ఏలూరు: శ్రీ నీలకంఠదాస్. కృష్ణా: ఎ. వెంకటేశ్వరరావు, గుంటూరు: వి. జాకోబ్, ఒంగోలు: శ్రీ బి దేవసహాయం, నెల్లూరు: కె. వి. సుబ్బయ్య. అనంతపూర్: డి హుసేన్ పీరాన్, చిత్తూరు: శ్రీ జి.కె. సుబ్రహ్మణ్యం, ఖమ్మం: కోటయ్య నల్గొండ: ఎ. రంగయ్య, హైదరాబాద్: గోవయ్య.

ఇతర డివిజన్ల నుండి సభ్యులను లోపల్పు చేసుకోటానికి కార్యవర్గానికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

సలాన్ అభ్యర్థనను పాటించండి

యూరోపియనులకు జీన్-జాక్వెస్ సుసిని విజ్ఞప్తి

అల్జీయర్స్, జూన్ 24

అల్జీరియాలోని ఓ.ఎ.ఎస్. పారా యకుడు జీన్-జాక్వెస్ సుసిని పైరేట్ ప్రాడ్‌కాస్టు ద్వారా జనరల్ సలాన్ అభ్యర్థనను పాటించాలని యూరోపియన్‌లను కోరాడు.

అల్జీయర్స్‌లో యూమధ్య ముస్లిం-యూరోపియన్ ప్రతినిధులు కుదుర్చుకున్న ఒడంబడికను పాటించాలని జనరల్ సలాన్ తన అనుయాయులు సభ్యత్వం కలిగి వారు. ఇవిత్తరగా పెరుగుతాయి. అంతేకాక ఆ చెరువులలో వాలాకాలం వరకు చేపలు విరివిగా దొరుకుతాయి.

రైల్వేమెరైల్ కార్మికుల వేతనాల పరిశీలనకు అడ్‌హాక్ కమిటీ

యేర్పాటు చేయాలని కేంద్రానికి అభ్యర్థన

భాగల్‌పూర్, జూన్ 24

అఖిల భారత రైల్వే మెరైన్ కార్మికుల మూడురోజుల సమ్మేళనం యిటీకి సమీప మండలి బరారీఘాట్‌లో జరిగిన సమాప్తమైంది.

భారత రైల్వేలలో పనిచేయునట్టి మెరైన్ కార్మికుల వేతనాలను, ఉద్యోగ పరిస్థితులను రెండవ వేతన నిర్ణాయక సంఘం నిర్ణయించనందుకు విచారం వెలిబుచ్చుతూ సమ్మేళనంలో ఒక తీర్మానం చేయబడింది.

1959 నవంబర్‌లో రెండవ వేతన నిర్ణాయక సంఘంచేసిన సూచన సమంజసమని తమ వేతనాలను పరిశీలించుటకు వెంటనే ఒక అడ్‌హాక్ కమిటీ వేర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించవైనది.

సమ్మేళనానికి శ్రీ బి. నిఘోష్ ఎం. ఎల్. ఏ. (పి. ఎస్. పి) అధ్యక్షత వహించాడు రైల్వే మెరైన్ కార్మికుల కోర్కెల జాబితాను సిద్ధపరచుటకు ఒక కమిటీగూడ ఏర్పాటు చేయబడింది.

.....

వనితా మహా విద్యాలయంలో పి.యు.సి. తరగతులు

ఈ ఏడాది ప్రారంభించుటకు యూనివర్సిటీ ఆమోదం

హైదరాబాద్, జూన్ 24

హైదరాబాద్‌లోని ఉస్మానియా పట్టభద్రుల సంఘం అధ్యర్థనను నడుపనిశ్చయించిన (పూర్వ యు, డబ్ల్యు సి ఏ. స్త్రీల కాలేజి) వనితా మహా విద్యాలయంలో పైన్సు, హ్యుమానిటీస్ కోర్సులుగల పి.యు.సి తరగతులు 1962-63 విద్యా సంవత్సరంలో నిర్వహించుటకు ఉస్మానియా యూనివర్సిటీ అఫిలియేషన్ మంజూరు చేసింది. ఈకళాశాలలోని పి.యు.సి. తరగతులలో పైన్సు: ఫిజికల్ పైన్స్, బైలాజికల్ పైన్సులు, హ్యుమానిటిస్ హిస్టరీ మోడర్న్ లాంగ్వేజి (ఉర్దూ తెలుగు, హిందీ) హిస్టరీసివిక్స్; హిస్టరీ సోషియాలజీ, హిస్టరీ ఎకనమిక్సు; సివిక్సు ఎకనమిక్సు ఉర్దూ-అరబ్బీ బోధించబడతాయి.

పాకిస్తాన్ మంత్రివర్గ అత్యవసర సమావేశం

కాశ్మీర్ విషయంలో భవిష్యత్ విధానాన్ని పరిశీలించిందని వార్త

ముర్రీ, పశ్చిమపాకిస్తాన్ జూన్ 24

భద్రతా మండలిలో ప్రవేశపెట్టబడిన కాశ్మీర్ తీర్మానం వీగిపోయినందున కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ముందెట్టి విధాన మవలంబించేది సోమవారం నేషనల్ అసెంబ్లీలో విదేశీయాంగ మంత్రి మొహమ్మద్ అలీ ప్రకటిస్తాడని గత సాయంత్రం అధికార వర్గాల ద్వారా తెలిసింది.

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ 4 గంటల నోటీసుతో నిన్న యిచట ప్రత్యేకంగా మంత్రివర్గ సమావేశాన్ని యేర్పాటుచేసి భవిష్యత్ విధానాన్ని గూర్చి పరిశీలించారు.

రావల్పిండిలో నేషనల్ అసెంబ్లీ సమావేశం మహమ్మద్ అలీ అభ్యర్థనపై అర్ధగంటలోనే అరు చేయబడింది. వెంటనే మంత్రులందరు 40 మైళ్ళ మేరలోనున్న మ్యూరీకు వచ్చారు. ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ మొన్నటి యిచటికి వచ్చారు.

కాశ్మీర్ సమస్యపై అర్లాండు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రష్యా వీటో చేసిందని నిన్న ఉదయం తెలిసినవెంటనే 11 గంటలకు మంత్రివర్గ సమావేశాన్ని అయూబ్ ఖాన్ యేర్పాటు చేశాడు. మంత్రివర్గం యేమి నిర్ణయించిందో తెలియలేదు.

రెండు మాసాల క్రితం అయూబ్ ఖాన్ ఒక ప్రకటన చేస్తూ భద్రతా మండలి పాక్‌కు అనుకూలంగా వర్తించకున్న కాశ్మీర్ సమస్యను సర్వసభ్య సమావేశానికి నివేదిస్తానని తెలిపిన విషయం పాఠకు తెలిసిందే

హాకర్ పి-1127 ఫైటర్ విమానం ఆకాశయానం

లండన్, జూన్ 24

బ్రిస్టల్‌లోని రాయల్ టైమానిక సంస్థ కాలూకు విమానాశ్రయము [illegible] పి-1127 [illegible] నము జూన్ 13వ తేదీన మొదటిసారి ఆకాశయానం చేసినది; ఇది నిలువుగా పైకి వెళ్ళే విమానం. ఈ మొదటి ఆకాశయానమును ఎడింబరో ప్రభువు, చాలామంది ప్రజలూ చూచినారు

రాయల్ నేవల్ ఎయిర్ వర్కిసు కాలూకు రాయల్ ఫ్లయింగ్ కోర్స్ 50వ వార్షికోత్సవం సందర్భంలో సైనిక విమానాల ఉత్సవం జరిగినది. ఆ ఉత్సవంలోనే యీ కొత్త సూపర్ సానిక్ విమానం మొదటి ఆకాశయానము జరిగినది.

రాయల్ ఎయిర్ ఫోర్స్ మార్షల్ దుస్తులతో విజ్ఞర్‌కోట నుంచి ఆర్ ఎఫ్ కేంద్రానికి హెలికాప్టర్‌లో వచ్చారు ఎడింబరో ప్రభువు. మొదట ప్రపంచ యుద్ధకాలపు విమానాలను తనిఖీ చేస్తుండగా చెవులు చిల్లులుపడే ఘీంకారంతో పి-1127 విమానం ఆకాశంలోకి వెళ్ళినది- గంటకు 650 మైళ్ళ వేగంతో బిల్ బెడ్ ఫర్డు నడపించినారు.

ప్రేక్షకులకు అభివందనం చేయించినాడు విమానం చేత బెడ్‌ఫర్డు- ఆ తరువాత నిలువుగా కిందికి దింపి 10 అడుగుల వ్యాసం వలయంలో నిలిపినాడు పి-1127 విమానమును.

భూమిశిస్తుబిల్లు ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర లెజిస్లేచర్ స్వతంత్రపార్టీ సమావేశ తీర్మానం

హైదరాబాద్, జూన్ 24

మొన్న యిక్కడ జరిగిన రాష్ట్ర లెజిస్లేచర్ స్వతంత్రపార్టీ సమావేశానికి శ్రీ గౌతులచ్చన్న అధ్యక్షత వహిస్తూ ప్రభుత్వం తీసుకురాదలచిన భూములిశిస్తు బిల్లు రైతాంగమును బలహీనపరచే స్థితిలోవున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈబిల్లును ఉపసంహరించుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశములో సభ్యులు తీర్మానంచేశారు.

రాష్ట్ర అసెంబ్లీనుంచి ఎగువసభకు జరిగే మొన్నికలలో పార్టీఅభ్యర్థిగా పోటీచేయుచున్న శ్రీ పైడా వెంకటరాయుడుకు మొదటి ప్రిఫరెన్సు ఓటు యివ్వడానికి సమావేశములో యేకగ్రీవ నిర్ణయం తీసుకోబడినది రెండవ ప్రిఫరెన్సు ఓటునుఎన్నికలలో పోటీచేస్తున్న శ్రీ పాగాపుల్లారెడ్డికి యిచ్చే విషయమును నిర్ణయించే అధికారాన్ని పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నకు యివ్వడానికి సభ్యులు నిశ్చయించారు

ఖనిజాల ఉత్పత్తి: 1962 ఫిబ్రవరినెల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 24

భారతదేశంలో 1962 ఫిబ్రవరి నెలలో ఉత్పత్తిఅయిన ఖనిజాలవిలువ రు. 144.8 మిలియన్లు ఇది క్రిందటి నెల ఉత్పత్తి విలువకంటే 0.6 రూపాయలు ఎక్కువ. ఆ నెలలో బొగ్గు ఉత్పత్తి విలువ రు. 102 మిలియన్లు. ఆ నెలలోని ఖనిజాలు ఉత్పత్తిమొత్తం విలువలో 71 శాతం. ఇతర వివరాలు: ఇనుము ఖనిజం 9.5మిలియను రూపాయలు మన్నువు రాయి రు. 7.1 మిలియన్లు మెంగనీసు ఖనిజం రు. 5.7 మిలియనులు బంగారం రు. 5.4 మిలియనులు ఉప్పు రు. 5.2 మిలియనులు అభ్రకం రు 2.8 మిలియనులు.

లోహఖనిజాలు

లోహ ఖనిజాల ఉత్పత్తి విలువ ఖనిజాల ఉత్పత్తి మొత్తం విలువలో 17 శాతం వున్నది వాటిలో ఇనుము కలిసిన ఖనిజాలు విలువ 11శాతం ఇనుము ఖనిజం ఉత్పత్తి 1,225,000 మెట్రికు టన్నులు. మెంగనీసు ఖనిజం ఉత్పత్తి 99,000 మెట్రికు టన్నులు. మెంగనీసు ఖనిజం దేశములో వాడకానికి 41,000 మెట్రికు టన్నులూ, ఎగుమతికి 86,000 మెట్రికు టన్నులూ విడుదలచేశారు, రాగి ఖనిజం 85,687 మెట్రికు టన్నులూ, బాక్సైటు 48,606 మెట్రికుటన్నులూ ఉత్పత్తిఅయాయి బంగారం 1962 జనవరిలో 419 కిలోగ్రాములు ఉత్పత్తి కాగా ఫిబ్రవరిలో 442 కిలో గ్రాములు ఉత్పత్తి అయింది

డోలోమైటు 70,000 మెట్రికు టన్నులూ, జిప్సం 78,000 మెట్రికు టన్నులూ ఉత్పత్తి అయాయి. ఉప్పు 177,000 మెట్రికు టన్నులు ఉత్పత్తి అయింది. జనవరిలో 86,000 మెట్రికు టన్నులు ఉత్పత్తి అయింది

డివిజనల్ రైల్వే వినియోగదార్ల సలహా సంఘం

ఔరంగాబాదు సమావేశంలో వివిధ అంశాలపై చర్చ

హైదరాబాదు, జూన్ 24

ఔరంగాబాదులోడివిజనల్ రైల్వేవినియోగదార్ల సలహాసంఘం 39 వ సమావేశము ఈనెల 28 న సికింద్రాబాదులోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ కె.మట్లాన్ అధ్యక్షతన జరిగింది. కమిటీ తంపున శ్రీ కె. ఆర్. నందగోపాల్, శ్రీ మట్లాన్‌కు స్వాగతం చెప్పారు.ప్రయాణీకులకు రైల్వేస్టేషన్లలో కల్పించవలసిన వసతి సౌకర్యాలు, విశ్రాంతి శాల విస్తరణ రైల్వే స్టేషనులందు విద్యుత్తు సరఫరా సౌకర్యం ఓవర్ బ్రిడ్జిలు మంచినీటి సౌకర్యం ముఖ్యగుడ్సు షెడ్లు గురించి సమావేశంలో సభ్యులు చర్చలు జరిపారు. దక్షిణ రైల్వేలోని హిందూపూర్, ధర్మవరం ప్రాంతాలు మీదుగాపోవు మీటర్ గేజ్ రైలు మార్గంపై నడిచే గూడ్సు రైళ్ళకు అందచేస్తున్న వాగనులు (సరఫరా)కు సంబంధించిన కోటా రిజిస్ట్రేషను పెంపుచేయాలన్న అంశాన్ని గురించి సభ్యులు చర్చించారు

జర్నలిజం ఇన్స్టిట్యూటు

కేంద్ర సమాచారమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 24

జర్నలిస్టులకు ఉన్నత శిక్షణ ఇవ్వడానికి, పత్రికారంగ జర్నలిస్టులకు స్వాతంత్ర్య శిక్షణ తరగతులు నిర్వహించడానికి దేశములో జర్నలిజం ఇన్స్టిట్యూటును నెలకొల్పే ప్రతిపాదన భారత ప్రభుత్వం, ఈస్టరన్ న్యూస్ పేపరు సొసైటీల పరిశీలనలో వున్నాయని కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీ శామ్ నాథ్ ఈమధ్య సభలో శ్రీ డి. సి శర్మ ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో తెలియచేశారు- అమెరికాలోని ప్రెస్ ఇన్స్టిట్యూటు పద్ధతిలో భారత దేశంలో ప్రెస్ ఇన్స్టిట్యూటు నెలకొల్పే ప్రతిపాదన వివరాలను యింతవరకూ తయారు చేయ లేదని కూడ ఆయన చెప్పారు-

అణుశక్తి సంస్థలో శిక్షణ తరగతులు

న్యూఢిల్లీ, జూన్ 24

అణు విజ్ఞానానికుండి రక్షణ, వినియుక్త అణు భౌతిక శాస్త్రాలలో ట్రాంబేలోని అణుశక్తి సంస్థ రెగ్యులర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని మొన్న లోక్ సభలో శ్రీ హరి విష్ణు కామత్ అడిగిన ప్రశ్నకు ప్రధాని మంత్రి లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

సమాజ వికాసం నిమిత్తం శిక్షణ కార్యక్రమాలు

పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపులసంఘ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జూన్ 24

ప్రజాసామాన్యానికి చదువు వేర్పడము, గ్రామీణప్రాంతాలలో విస్తృతమయిన శిక్షణ కార్యక్రమాలు కొనసాగించుట ద్వారా రాజకీయ, ఆర్థిక సామాజిక ప్రజాస్వామ్యవిధికి ఆటంకాలు తొలగిపోగలవన్న అభిప్రాయాన్ని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే వ్యక్తీకరించారు.

సమాజ వికాస పంచాయతీ రాజ్య సహకార మంత్రిత్వశాఖ కాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠిసంప్రదింపుల సంఘం ఈనెల 28న సమావేశమయినప్పుడు తన మంత్రిత్వ శాఖ ప్రారంభించిన వివిధ శిక్షణ కార్యక్రమాలను ఆయన వివరించి భారతదేశములో ప్రజాప్రతినిధులసంఖ్య చాలా యెక్కువఅనీ, పార్లమెంటుసభ్యులు 750 మంది చాలాను, రాష్ట్ర శాసన సభ్యులు 3 వేలమందిచాలాను ఉన్నారని వీరు గ్రామీణ ప్రజలకు పంచాయతీ రాజ్య సందేశాన్ని అందజేయవలసి ఉంటుందని శ్రీ డే చెప్పారు. పార్లమెంటుసభ్యులు చాలామంది ఈ ప్రతిపాదనను ఆమోదించారు. పార్లమెంటు సభ్యులు శాసనసభ్యుల నిమిత్తము అధ్యయన శిక్షణ శిబిరాలను ఏర్పాటుచేయాలనీ, స్వంతబాధ్యతపై ప్రజా సామాన్యానికి విద్యా బోధన సాగించే నిమిత్తం ప్రజా ప్రతినిధులు కొన్ని గ్రామాలను ఎంచుకోవాలని సమావేశంలో సభ్యులు మాటాడారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడేళ్ళ క్రితం జరిగిన శిబిరం ఫలితంగా పంచాయతీ రాజ్య వ్యవస్థను శీఘ్రముగా ప్రవేశపెట్టడానికి సాధ్యమయిందనీ, సమాజ వికాస, సహకార పంచాయతీ రాజ్య వ్యవస్థకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి పార్లమెంటు సభ్యుల కోసం ఒక శిబిరాన్ని జూన్ 28, 24వ తేదీలలో ఏర్పాటుచేయడంజరుగుతుందని శ్రీ ఎస్.కె. డే చెప్పారు. ఇలాటి శిబిరాలను రాష్ట్రాలలో కూడా ఏర్పాటుచేయడం మంచిదని ఆయన అభిప్రాయపడినారు. సమాజ వికాస ఉద్యమ సిద్ధాంతానికి అనుగుణముగా నేషనల్ కోఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్‌ల వంటి అనధికారసంస్థలకు శిక్షణకార్యక్రమాలను క్రమంగా అప్పగింత పెట్టడమువలనుగోలుదనీ శ్రీ డే చెప్పారు గ్రామీణులకు విద్యాధికులను నిమిత్తం వరప్రదారిగా అన్నిగ్రామాలలో బ్లాకు సమావేశాలను ఏర్పాటు చేయాలన్న సూచనను ఆయన ఆమోదించారు. యూనివర్సిటీ తరగతులలోసమాజాభివృద్ధికిసంబంధించినవిషయాలపై పాఠ్య ప్రణాళికలను ప్రవేశపెట్టడానికి యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ డే చెప్పారు. సమాజవికాస మంత్రిత్వశాఖ తయారు చేస్తున్న సాహిత్యాన్ని వివిధ ప్రాంతీయభాషలలోకి అనువదించి ప్రకటించే నిమిత్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

డెలివరీ నిబంధనలు, షరతుల ఒడంబడికతో ఎమ్. ఎస్. షీట్స్ 50 టన్నులు, మరియు శాలం II రేట్లకు 8'×8' సైజులో 18 మరియు 20 గేజుల పట్టీలు చేయుటకు తెల్లాగితముమీద సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ షీట్లు దేశీయమైనవి లేక దిగుమతి వుత్పత్తివి అయివుండవచ్చును. దిగుమతి షీట్ల విషయంలో ఐరన్ & స్టీల్ కంట్రోలర్ చే నిర్ణయించిన ప్రకారం రేటు చెల్లించబడును.

టెండర్లు మా వర్సేజ్ ఆఫీసర్ (జనరల్)కు 12-7-1962 సా॥ 2-30 గం॥ లోపు అందజేయవచ్చును. అట్టి వాటిని ఆదేరోజు సా॥ 3-00 గం॥ తెరవబడును.

కోరబడిన ధరావతు పైకం రు. 1000-00 వగదు లేక డిమాండ్ డ్రాఫ్టుద్వారా ఛీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కి చెల్లించి రసీదు టెండరువెంట జతపరుచవలెను.

ముషీరాబాద్
హైద్రాబాద్ (ఆం. ప్ర)
తేది 22-6-62.

గురుప్రసాద్
ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

వేలము ప్రకటన

ఇందు మూలమున సమస్త జనులకు తెలియచేయునది యేమనగా సుమారు (50,000) ఘనపుటడుగుల రౌండు లేకు కలప మరియు (7,000) ఘనపుటడుగుల లేకు సైజు కట్టె, రీపరు లాట్లు ప్రతిలాటు (800) ఘ. అ. గల లాట్లలో మరియు (60,000) ఘ. అ. ఇతర కలప, (1,00,000) ఘ. అ. నవ్యము కాని (Unsound) లేకు కట్టె (3,000) టన్నుల పశాట మరియు (100) లారీలోడు రంపపుపొడి (Sawdust) గవర్నమెంటు టింబరు డిపో జన్నారములో తేది. 27-6-1962 మధ్యాహ్నము రెండు గంటలనుండి వేలము ప్రారంభింపబడును. వేలము 28-6-62 మరియు అవసరమైనచో తదితర దినములలో కూడ ప్రతిదినము ఉ॥ 9 గంటలనుండి ప్రారంభింపబడును.

ఇతర నిబంధనములు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ మంచిర్యాల మరియు గవర్నమెంటు టింబర్ డిపో ఆఫీసు జన్నారము ఆదిలాబాద్ జిల్లానుండి తెలుసుకొనవచ్చును.

ఇట్లు
పి. వి. రమణ
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
మంచిర్యాల డివిజన్ తేది. 9-6-1962.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు

మేనేజరు,
గోలకొండ పత్రిక

తిరిగి స్కూలుకి...

బిస్నీ బట్టలతో
విశిష్టతకు మన్నికకు
పేరు పడ్డవి

కేస్‌మెంట్ గుడ్డ
స్కూలు యూనిఫారంలకు పొలాలకు అందమైనది
క్రేప్
తెలుపు ఫాన్సీల్ రంగులలో పోలీకల్ వొక్కాలు
డ్రిల్లులు టస్సూరులు
తెలుపు, రంగువి లేక కాకి - పిల్లల నిక్కరులకు



QUALITY FABRICS
BINNY & CO. MADRAS LTD.

మీకు కావలసిన బిస్నీ నమూనా కంట్రోలు ధరలతో ఈ సైనుబోర్డు గల బిస్నీ వ్యాపారస్థులవద్దనే కొనండి.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిస్నీ & కంపెనీ (మద్రాసు)
లిమిటెడ్ వారిశాఖ

WT-BC/SR/ 18

హైదరాబాదు-వి

26 జూన్ సంగళవారం

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, (విజయవాడ నుండి 8 లే), 6-55 వార్తల క్రమ వివరణ, 7-00 తెలుగు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 విజయవాడ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 డి. ఎమ్. టాగూర్: తరిత్ వీణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సుగమ్ సంగీత్: గోదావరీ అంగార్కర్, 1-15 సుబద్ధ సంగీత్ 1-30 వార్తల గోష్ఠి, 1-50 తెలుగు, 2-00 హైద్రాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని చాడీలు - చాడీ కోరులు - స్కెచ్ వి. శాస్త్రి రాచార్యులు, 6-30 నగర వాణి, 7-00 తెలుగు, 7-15 కన్నడ లోకతలకు, 7-30 సుగం సంగీత్, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 పుస్తక సమీక్ష, (ఉర్దూ), 8-15 లోకతల ఉత్తరాలకు జవాబులు, 8-30 బి. భువనేశ్వరి, 8-55 ఢిల్లీనుంచి రిలే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 డి. ఎమ్. టాగూర్: తరిత్ వీణ, 10-00 అఖిల భారత రూపక కార్యక్రమము మరువబడిన మనుష్యులు (విజయవాడ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 బి. భువనేశ్వరి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-45 హైద్రాబాద్ ఎ వలె, 8-00 అయివిన్యాసం, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఎ. కె. పి. నటరాజన్: క్లారినెట్, 9-30 హరికథ (విజయవాడ నుండి రిలే), 10-00 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దేశపునర్నిర్మాణంలో స్త్రీలపాత్ర అను విషయంపై సమాచార కేంద్రంలో గోష్ఠి యీ నెల 20 వ తేదీన జరిగినప్పుడు మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగించినప్పటి దృశ్యం.

బాలలను 'నిమోనియా' వ్యాధి నుండి కాపాడటం ఎలాగు?

[డాక్టర్ ఎన్. పొద్దోర్చన్నా]

బాలలకు నిమోనియావ్యాధి చాలా ప్రమాదకరం. పసిపాపలకు మరీ ప్రమాదకరం- నిమోకోనీ, లేదా యితర సూక్ష్మక్రిములు బయటి నుండి శరీరంలో ప్రవేశించినప్పుడు యీ వ్యాధి వస్తుంది- ఈ సూక్ష్మక్రిములు ముక్కు, శ్వాసనాళము, గొంతు మొదలైన వాటి మార్గపు పొరల్లో వృద్ధి పొందుతాయి- అటుతర్వాత అవి ఊపిరితిత్తులలో, రొమ్ములో ప్రవేశిస్తాయి.

ఒక్కొక్కప్పుడు నిమోనియా క్రిములు నరాలని రొమ్ములో, ఊపిరితిత్తులలో ప్రవేశించటంవల్ల అక్కడ కాపు యేర్పడవచ్చు- తలుపులుమూసి ఉన్న గదిలోని గాలి అనేకరకాల క్రిములతో కలుషితమై ఉంటుంది. అందువల్ల బాలలు ఉన్న గదులోకి గాలి బాగా లోపలంగా వచ్చీ పోతూ ఉండేట్లు చూడాలి- బాలలూ; పెద్దలు కూడా ఒకవిధంగా సూక్ష్మక్రిములను గాలితో లోనికిపీల్చుకొంటారన్నమాట వాస్తవమే- కాని బాలలు పెద్దవారికంటే బలహీనులు కావటంవల్ల వారికి వ్యాధి సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి- చాలాసార్లు, ముక్కులోనూ, గొంతులోనూ ప్రవేశించి, మామూలు పరిస్థితుల్లో ప్రమాదకరమైనవి అక్కడే ఉంటూవచ్చే యీ సూక్ష్మక్రిములు, జలుబు చేసినప్పుడు ప్రమాదకరంగా పరిణమించవచ్చును.

శరీరాన్ని బలహీనపర్చే ఇతర కారణాలకంటే కూడా వ్యాధికి బాధితులు వచ్చును- అనారోగ్యకర పరిస్థితులు, శుభ్రమైన గాలి లేకపోవటం, అధికోష్ణత, బాలలకు పాలు గాక యితర ఆహారం యివ్వటం చాలాముందుగానే ప్రారంభించటం బలహీనత, పోషకాహారం లేకపోవటం అలాంటి కారణాలు కావచ్చును.

నిజానికి బలహీనముగా, బరువు తక్కువగా ఉన్న బాలలకు నిమోనియా వ్యాధిసోకే అవకాశాలు యెక్కువగా ఉన్నాయి- ఎముకల జబ్బు ఉన్న బాలలకు యీ వ్యాధి త్వరగా సంక్రమిస్తుంది- అందువల్ల యెముకల జబ్బు (రికెట్స్) పు యెంత త్వరలో చికిత్స జరిపితే అంతగా ఆ వ్యాధి ఉన్న బాలలను నిమోనియానుండి కాపాడవచ్చును- పోషకాహారం లేకపోవటం వల్లకూడా నిమోనియా సోకవచ్చునని ఇంతకుముందు చెప్పాను- అందువల్ల తలిదండ్రులు తమ బాలలను నిమోనియా వ్యాధి నుండి కాపాడుకోవాలంటే తమ బాలలకు చక్కని పోషకాహారం యివ్వవలసి ఉంటుంది.

బాలలను నిమోనియా వ్యాధి నుండి కాపాడాలంటే యేమిచేయవలసి ఉంటుంది?

బాలలకు జలుబు చేయకుండా చూస్తూఉండాలి- జలుబుచేస్తే దానికి వెంటనే చికిత్స చేయాలి- ఫ్లూ వ్యాధి తరచుగా అంటువ్యాధులతో బాధపడుతున్న వారినుండి బాలలను దూరంగా ఉంచాలి- తాకి జలుబుచేసి, దగ్గువస్తున్నట్లయితే, పసిబిడ్డను పాలుపట్టేముందు శుభ్రముగా నున్నని గుడ్డను ముక్కుకూ, నోటికీ అడ్డాదిడ్డంగా కట్టుకోవాలి- చాలా చల్లని గాలి బాలలకు హానికలిగించే ప్రమాదం ఉన్నప్పటికీ, అటువంటి చల్లగాలికి బాలలుతట్టుకోవటంలో అలవాటు పడేట్టుచేయటం మంచిది- ఇందుకోసం పసివయస్సులోనే బాలలను చల్లని గాలిలోకి వాహ్యాళికి తీసుకొనిపోతూఉండాలి. దీనివల్ల బాలల ఆరోగ్యం చాలాబాగు పడుతుంది.

పసిపాపలకు స్నానంచేయిస్తూ ఉన్నప్పుడు కూడా ఆరోగ్యం బాగా ఉండి వ్యాధులు సోకవు.

పాపలకు బిడారు మాసాలు వచ్చే వరకు తల్లి పాలేయివ్వటం ద్వారా కూడా వ్యాధులు రాకుండా కాపాడవచ్చును- బాలలకు ఇచ్చే ఆహారంలో విటమిన్ "సి" తగినంతగా ఉండేట్టు చూడాలి- పండ్లు, కూరగాయల రసములలో విటమిన్ "సి" బాగా ఉంటుంది.

ఇన్ ఫ్లూయెంజా కారణంగా వచ్చే నిమోనియా కొద్దిసేపటి ఉష్ణంతో ప్రారంభమవుతుంది- పడిశము, దగ్గు, ఆయాసము ఉంటాయి- వ్యాధి సోకిన మొదటి రోజులలో ముక్కు, శ్వాసనాళం పైభాగంలో వాపు, మంట మొదలవుతుంది- సాధారణ ఆరోగ్య పరిస్థితి క్రమంగా క్షీణిస్తుంది- వ్యాధి సోకిన పాపలు ఆహారం తీసుకోరు, సరిగ్గా నిద్రపోరు- వాపు ఊపిరితిత్తులకు వ్యాపించినప్పుడు 104 - 105 డిగ్రీల జ్వరం వస్తుంది- దగ్గు యెక్కువగా ఉంటుంది- ఆరాటం అధికంగా ఉంటుంది- కొనిగొన్ని సందర్భాల్లో రోగి మందకొడిగా పడిఉండటం కూడా జరుగుతుంది- ఊపిరిబరువుగా, త్వరత్వరగా (నిముషానికి 60-80 మార్లు) తీస్తూఉంటారు- మూలగటం ఉంటుంది- చాలా తీవ్రమైన కేసుల్లో రోగి ముక్కుచుట్టూ నీలముగా మారుతుంది- నోటి నుండి నురుగు వస్తుంటుంది. చర్మం పాలిపోతుంది- కాళ్ళు చేతులు చల్లగా ఉంటాయి- కొన్ని సందర్భాలలో కాళ్లు, చేతులు వాస్తాయి కూడా- నిమోనియావచ్చిన బాలలకు ఒక్కొక్కసారి వాంతులు, విరేచనాలు ప్రారంభమయి పరిస్థితి విషమిస్తూ ఉంటుంది.

సరియైన చికిత్స చేసినట్లయితే నిమోనియా రెండవవారంలో తగ్గిపోతుంది- కాని కొన్ని సమయాలలో యెక్కువ కాలం కూడా పట్టవచ్చును.

నిమోనియా వ్యాధి సోకిన వ్యక్తిని సాధ్యమైనంత త్వరలో హాస్పటల్‌లో చేర్చవలసి ఉంటుంది- ఎందువల్ల నంటే యీ వ్యాధి చికిత్సకోసం రోగిని ప్రవీణుడైన డాక్టర్ నిరంతరం పరిశీలిస్తూ ఉండటం అవసరం. నిమోనియా అంతతీవ్రమైన రూపంలో లేకపోయినట్లయితే రోగి సాధారణంగా యింటిలోనే ఉండి చికిత్సను పొందుతూ ఉంటాడు- అటువంటి సందర్భాల్లో కూడా డాక్టర్ల సలహా లను పొందుతూ అతిజాగ్రత్తగా వ్యవహరించటం అవసరం.

జబ్బుగాఉన్న బాలను వెనుక తలగడలు వుంచి పీటవాలుగా పడుకోపడుకోబెట్టటం మంచిది- పాపను యెత్తుకొని ఉండటం ఉత్తమం- స్వచ్ఛమైనగాలి లభించేటట్టు చూడాలి.

మామూలుగా రోగికి ఆకలి ఉండదు- అందువల్ల ఆహారం, నీరు తగినంతగా తీసుకొనేట్లు చేయాలి. కాని వాంతిచేసుకొనకుండా చూడాలి.

శ్వాసాన్ని ముగిస్తూ, బాలలకు నిమోనియా వ్యాధి ప్రమాదకరమైనదని మేము మరొకసారి నొక్కి చెప్పవలసిఉన్నది- డాక్టర్లు, తల్లి చాలా జాగ్రత్తను వహించవలసి ఉంటుంది.

.....

లాటిన్ అమెరికా దేశాలకు చైనా ప్రసారాలు

భారత దేశంపై తీవ్ర వ్యతిరేక ప్రచారం సాగుతున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24

లాటిన్ అమెరికా దేశాలకు చేస్తున్న తమ ప్రసారాలలో చైనా భారత దేశానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం కొనసాగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని రేడియో సమాచార శాఖ ఉపమంత్రి శ్రీరామనాథ్ [illegible] రవీంద్రవర్మ, పి ఆర్. చక్రవర్తి ఈ మధ్య లోకసభలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియచేశారు. వివిధ వార్తా పత్రికలు, ఇతర పత్రికలలో వస్తున్న వార్తలు వ్యాసాల మూలంగా అటువంటి అభిప్రాయమే కలుగుతున్నదనీ, ఈ విషయంలో ఇంతకు మించి అధికార పూర్వకంగా ఎట్టి సమాచారంగానీ ప్రభుత్వానికి అందలేదనికూడా ఆయన అన్నారు.

అనేక సాంకేతిక కారణాలవల్ల ఆలిండియా రేడియో లాటిన్ అమెరికా దేశాలకు ఎట్టి ప్రసారాలు గానీ చెయ్యడంలేదనీ, విదేశాలలోని ప్రజలకు ఈవిషయంతో భారతీయ దృక్పథాన్ని వివరించేందుకుగాను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన విదేశ ప్రచార వ్యవహారాల విభాగం వార్తా ప్రకటనలు చెయ్యడమే కాకుండా, ఈ విషయాలు అక్కడి ప్రజలకు బాగా తెలియచేయడానికి ఇతర ఏర్పాట్లుకూడా చేసింది

భారతదేశానికి వ్యతిరేకంగా చైనా చేస్తున్న ప్రచారాన్ని ఖండించడానికాను ఆలిండియా రేడియో ఎట్టివిదేశ ప్రసారాలుగానీ చెయ్యడంలేదనికూడ ఉపమంత్రి శ్రీరామనాథ్ తెలియచేశారు. అయితే అప్పుడప్పుడు రేడియో ప్రసంగాలు, వార్తా ప్రసారాలు, వ్యాఖ్యానాలు మొదలైన వాటితో సరిహద్దు సమస్య అందుకు సంబంధించిన ఇతర విషయాల ప్రస్తావన ఉంటున్నదని ఆయన అన్నారు.

ఆసియా దేశాలకు కార్యక్రమాలు ఆకాశవాణి ఏయే సమయాలలో ఏ భాషలో ప్రసారం చేస్తున్నదీ తెలిపే ఒక వివరణను కూడా కేంద్ర ఉపమంత్రి అందచేశారు.

...—

దేవరకొండ బి. డి. ఓ చర్యవల్ల ఉపాధ్యాయుల కడగండ్లు

దేవరకొండ, జూన్ 24

పంచాయత్‌రాజ్ కమిష్నర్ ఆదేశానుసారం దేవరకొండ బి.డి.ఓ. డి. ఎస్. నిలేనిటీచర్ అభ్యర్థులను ఉద్యోగంనుండి తొలగించుటకు బదులు డి ఎస్ సి. అయిన టీచర్ అభ్యర్థులను తొలగించారు తొలగించబడిన టీచర్లు చాలా దీనస్థితిలోనున్నారు. వీరిమొర వినువారు లేరు. ఈవిషయమై స్థానిక ఉపాధ్యాయ సంఘం నాయకుడు శ్రీ యం. రంగారెడ్డి పంచాయతిసమితి అధ్యక్షునితో కలిసి ఉపాధ్యాయుల పరిస్థితినివివరించారని శ్రీ వి. సద్గురుప్రసాద్ (కార్యదర్శి ఉపాధ్యాయ సంఘం దేవరకొండ) తెలిపారు.

మూడు ఖండాలతో అణ్వాస్త్రరహిత ప్రాంతం

యేర్పాటు చేయాలని అణ్వాస్త్ర నిషేధ సమావేశం అభ్యర్థన

అక్రా, జూన్ 24

ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికాలతో అణ్వాస్త్రరహిత ప్రాంతాన్ని సృష్టించాలని యిచట జరుగుచున్న అణ్వాస్త్ర నిషేధ సమావేశం అభ్యర్థించింది.

పైమూడు ఖండాలలోని దేశాలు తమభూభాగంలో అణు ఆయుధ స్థావరాల యేర్పాటుకు అనుమతించకూడదని, అణ్వాస్త్రములను తమభూమిపైకి తేనీయకుండుటకు చర్యలు తీసుకోవాలని అణ్వాస్త్రనిషేధ సమావేశం ఆదేశాలు కోరుతుంది. విపులంగా తెప్పించే విదేశీ అణ్వాస్త్రములను పొందుచున్నట్టి అన్ని ప్రపంచదేశాలు వాటిని నిరాకరించాలని కోరబడతాయి.

అణ్వాస్త్ర నిషేధ సమావేశం గురువారం ప్రారంభమైంది. వారంరోజుల పాటు కొనసాగుతుంది. సమావేశంలో ప్రపంచంలో ప్రముఖులు పాల్గొంటున్నారు.

—

సంస్కృత పత్రికలకు కేంద్రం గ్రాంట్లు

న్యూఢిల్లీ, జూన్ 24

కొన్ని సంస్కృత పత్రికల అభివృద్ధికి భారత ప్రభుత్వం 1960-61, 1961-62 లలో అడ్‌హాక్ గ్రాంట్లు మంజూరు చేసినదనీ, వర్తమాన సంవత్సరంలో కూడ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు జరుపనున్నదనీ, అందు నిమిత్తమై దరఖాస్తులు ఆగస్టు 31 లోగా స్పెషల్ ఆఫీసరు, సంస్కృతం భారత ప్రభుత్వం విద్యామంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ-2అన్న చిరునామాకు పంపాలని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది

1959-60, 1960-61, 1961-62 సంవత్సరాల ఆదాయ వ్యయ పట్టిక, పత్రిక అభివృద్ధికి తలపెట్టిన చర్యల పూర్తి వివరాలు, గ్రాంటుగా కావల్సిన మొత్తం మున్నగు అన్ని వివరాలతో త్రైమాసిక అర్ధ సంవత్సర వార్షిక, పత్రిక లైతే మూడు సంచికల ఐదేసి ప్రతులు, యితరములైతే ఆరు లాజాసంచికల ఐదేసి ప్రతులు (1961 డిసెంబరు 31 కు కొద్ది ముందుగా ప్రచురణ అయినవి) దరఖాస్తుతో పాటు పంపాలి పాత అప్పులు తీర్చుకోడానికి గ్రాంట్లు యివ్వబడవు.

—...

ఇండోనేషియా ప్రధాన [redacted] సంజీవరెడ్డి

ప్రధానహోదాలలో మార్పు

జకార్తా, జూన్ 24

జనరల్ అబ్దుల్ హారిస్ నాసూషన్ స్థానే ఇండోనేషియా సైనిక ప్రధానాధికారిగ మేజర్ జనరల్ అహమద్ జానీని ఇండోనేషియా ప్రసిడెంట్ డా॥ సుకర్నో నియమించారు. నూతన పదవితో పాటు జనరల్ జానీ పశ్చిమ ఇరియన్ విమోచనోద్యమ సైన్యాలకు గూడ సాయకత్వం వహిస్తాడు.

జనరల్ నాసూషన్ త్రివిధ సైనిక ప్రధానాధికారిగ, జాతీయ భద్రత, రక్షణ మంత్రిగ నియమింపబడ్డాడు. ఇండోనేషియా సైనికఉపనాయకుడు లెఫ్టినెంట్ జనరల్ గటాట్ సుబ్రోటో యీ వ్యాపారంతమున మరణించినందున ప్రెసిడెంట్ పై విధంగా మార్పు చేయాల్సి వచ్చింది.

కలకత్తాలో వాణిజ్య మండలి సమావేశం

న్యూఢిల్లీ జూన్ 24

కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రిత్వశాఖలో ఇటీవల ఏర్పాటైన వాణిజ్య మండలి రెండవ సమావేశం కలకత్తాలో జూలై 6 వ తేదీనజరుగుతుంది అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీమనూభాయ్‌షా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ సమావేశంలో ఎనిమిదిఅంశాలు పరిశీలనకు వస్తాయి. జనపనార, మాలు వస్త్రాలు, తేయాకు విదేశాలకు ఎగుమతి చెయ్యడానికి గల అవకాశాలను గురించి ఈసమావేశంలో ప్రత్యేకంగా పరిశీలిస్తారు. ఎగుమతిదారులకు ఋణ సౌకర్యాలను ఇతోధికంచేసే విషయం కూడా ఈ సమావేశంలో పరిశీలనకు వస్తుంది!

.....

వారిసేవకు వారిపాలు.

మెసర్స్ కల్వమూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, జూన్ 23
(క్వింటల్ ధరలు)

పాలకుంటలు బియ్యం	64.00	58.00
గుజ్జులు	60.50	61.50
నెం. 19 నెంబర్లు	52.00	57.00
కొద్దు బియ్యాలు	48.00	52.00
గర్కులు	50.00	52.00
హామకరాంలు	55.00	60.00
ఐంగారు జీగెలు	65.00	68.00
గొట్టెబియ్యం	42.00	46.00
24 నెంబర్లు	85.00	88.00
ఎస్. కె. బియ్యం	64.00	66.00
కొత్త నాంబర్లు	66.00	79.00
పాతనాంబర్లు	88.00	94.00
సుసుమ బియ్యం	59.00	60.00
పచ్చకొన్నలు	38.00	40.00
దట్టికొన్నలు	39.00	42.00
తెల్లకొన్నలు	45.00	50.00
పసుపు	156.00	168.00
కందులు పెద్దవి	50.00	58.00
కందులు చిన్నవి	46.00	48.00
మినుములు	76.00	80.00
పెసలు	44.00	46.50
పెసలు	48.00	50.00
ఉలవలు	28.50	31.00
శెల్లం	44.00	54.00
మిరపకాయలు	145.00	210.00
పసుపు	85.00	90.00
పుల్లిగడ్డ	14.00	17.75
యెల్లిగడ్డ	78.00	94.00
తెల్లనువ్వులు	108.00	180.00
ఆముదాలు	58.00	59.00
ధనియాలు	59.00	68.00
జీలకర్రలు	55.00	57.00
ఇలాతిపల్కు పెద్దది	102.00	108.00
ఇలాతిపల్కు సం॥ 18	74.00	80.00
ఐస్సి గోధుమలు	60.00	70.00
శర్బతి గోధుమలు	62.00	63.00
పత్తిగింజలు	38.00	40.00
కందులు పెద్దవి	51.00	52.50
కందులు చిన్నవి	43.00	48.00
కందిపప్పు పెద్దది	70.00	72.00
కందిపప్పు చిన్నది	68.00	65.00
సెనగపప్పు	51.00	55.50
మినుపపప్పు	108.00	101.00
పెసరపప్పు	70.00	72.00
పల్కునూనె 10 కిలో	17.88	18.00
కల్నిపిండి	28.00	28.50

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 8 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాసంఘంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

(4) పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్ రోడ్, హైద్రాబాద్.

విజయవాడ

267.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 5-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తెలుగు, 7-15 సంగీత శిక్షణ, 7-30 ద్వారం దుర్గా ప్రసాదరావు: వయొలిన్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాదు నుండి రిలే), 1-00 పేరంటం, స్త్రీల కార్యక్రమము 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని (హైద్రాబాదు నుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే) 8-00 ద్వారం దుర్గా ప్రసాదరావు: వయొలిన్, 8-30 ఉభయ కుశలోపరి, 8-45 ఫిల్మ్ సంగీతము, 9-00 అం-వా, 9-15 ఎమ్. ఎల్. వసంతకుమారి, 9-30 హరికథ, ఉప్పాలూరి రాఘవశాస్త్రి, 10-00 మరువబడిన మనుష్యులు రూపకము, ఆంగ్ల మాతృక: ఎమ్. వి. మాధ్యూ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రాకపోకలు

ఆరోగ్య, వైద్యశాఖామంత్రి శ్రీ యస్-ఆర్-వై- శివరామ ప్రసాద్ జూన్ 30 వ తేదీరాత్రి 8-30 గంటలకు కర్నూలు బయలుదేరివెళ్ళి జులై 2 వ తేదీ ఉదయం 8-30 గంటలకు హైదరాబాదు వస్తారు.

నేటి రాత్రి

వినోద్ ఫిలిమ్స్ వారి చిత్రం:

నాగ్ దేవత

పాముల వాద్యగోష్ఠి ఆ బాణికి అంజలి నృత్యం చూడండి!

తా: అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్. వ్యాస్, నిరంజనశర్మ, లీలాచిట్నీస్.

నౌరంగ్

(పూర్తి ఏర్ కండిషన్డు) హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

ఉషా ఫిలిమ్స్ రిలీజ్.

లేఖావళి

గద్వాల స్కూళ్ళలో విద్యా వ్యాపారం

ఆర్యా!

గద్వాలలో ప్రభుసంస్థా, ప్రతి ప్రభుత్వశాఖ, ప్రతిపాలకుని నిత్యజీవితంమీద కూడ రాజకీయ నియంత్రృత్వం ప్రళయ తాండవ చేస్తున్నది. ఈ పరిస్థితులు చూస్తుంటే పురాణములలోని రావణ పరిపాలన, చరిత్రలోని హిట్లర్ నియంత్రృత్వం, ఇప్పటి కమ్యూనిస్టు రాజ్యాలలోని ప్రజాస్వామ్యము అన్నీ గద్వాలలో కనపడుచున్నవి.

భావిపౌరులను తయారు చేయవలసిన ఉపాధ్యాయులలో కేవలము మరిర మహిళామాత్రమే ఆనందదాయకములనే ఉమర్ కయాం సాంప్రదాయం అనుసరణలో కానవస్తున్నది. బాలికా పాఠశాలల ఉపాధ్యాయినీ బృందాల వైఖరుల కారణంగా పాఠశాలలోని కొందరు తలిదండ్రులు ఆడ బాలికలకు ఇంగ్లీషు చదువులు మానిపించి వెళ్ళుళ్ళు చేయడమో లేక కాపురాలు యెత్తుకొని వేరే గ్రామాలకు వెళ్ళి విద్యకు చదువు సాగించుకోడమో తప్ప గత్యంతరంలేదు వారి మెర అడికిచే వారు కానరావడం లేదు. బాలబాలికా పాఠశాలల ఉపాధ్యాయుల మధ్య సహోద్యగల్పించి రాయబారాలు నడుపుటకు ఆయాపాఠశాలలోనిచ ప్రాసీలనుబలవంతముగా ఉపయోగించుకుంటున్నారని వినికిడి. మొత్తుకుంటున్నారు ఇటవలి ప్రభుత్వపు ముసాఫర్ బంగ్లాలు విలాస కేంద్రాలుగా మారుచున్న వదంతులు ఊరంతా వ్యాపిస్తున్నవి. స్కూళ్లు తెరచిన యూనీఫాం టీచర్లకు సంక్రాంతిగా అవుచున్నది. ప్రవేటుగా చదివి ప్రాథమిక పాఠశాలలలో చేర

పరిశ్రమలు జాతిసంపత్తి

వాటికి నష్టంకలుగనీయగూడదని కార్మికులకు శ్రీ చంద్రవదా విజ్ఞప్తి

హైపూర్, జూన్ 24

పరిశ్రమలలో కార్మికులు గూడా సమభాగస్వాములని పరిగణిస్తూ వారిని ప్రోత్సహించవలసి అణగారియున్న శక్తిని మేల్కొల్పాలని భారతీయ రైల్వే పనివారల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్.ఆర్. చాన్దవదా నొక్కి వక్కాణించారు.

సమాఖ్య రెండవ వార్షిక సమ్మేళనానికి శ్రీ చాన్దవదా నేడిచట అధ్యక్షత వహించారు. "కార్మికులు నిర్వహణలో పాల్గొనుటవల్ల వారిఆలోచనలో మార్పువచ్చి మంచిగా కృషిచేస్తారు. పరిశ్రమల నిర్వహణలో కార్మికులు సమర్థవంతంగా పనిచేయుటకు పరిశ్రమకు సంబంధించిన పరిజ్ఞానము, అవసమైన శిక్షణ, ఉద్దేశ సాధనకు కృషి అవసరం" ముఖ్యమని చాన్దవదా చెప్పారు

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు గూడా అవకాశం కల్పించాలని ప్రణాళికా సంఘం నివేదికలో పేర్కొనబడింది. తత్ఫలితమే ప్రభుత్వ శివ ప్రణాళికలో యీవిధానాన్ని గూడా చేర్చింది.

పరిశ్రమలు సంఘ సంపత్తి యజమానులకుగాని, కార్మికులకుగాని అని చెందవు. కనుక పరిశ్రమలుమూతబడునట్లు చేయుట ఒక నేరం: యేమైనా విశేషాలు కలిగినచో కార్మికులు పరిశ్రమకు నష్టం వాటిల్లకుండా పరిష్కరించుకోవాలని శ్రీమతి చాన్దవదా సూచించారు.

తాండూర్ మునిసిపల్ అధ్యక్షుని యెన్నిక

హైదరాబాద్, జూన్ 24

తాండూరు మునిసిపల్ అధ్యక్షులుగా శ్రీ చంద్రశేఖర్ యెన్నికైనారు. కాశీబుగ్గ, గొల్లపూడి, పంచాయతీ సమితుల అధ్యక్షులుగా శ్రీయుతులు డి. కామేశం చౌదరి, వి. పూర్ణచంద్రరావు, ప్రభృతులు యెన్నికైనారు. వంకిడి పంచాయతీ సమితి ఉపాధ్యక్షపదవికి శ్రీ ఎ. బాలర్జ ఎన్నికైనారు. మన్నూరు సమితి అధ్యక్షులుగా శ్రీ రామాచారి యెన్నిక కాగలరని తెలుస్తున్నది.

నోరు విద్యార్థులు ఉపాధ్యాయులకు [illegible] పిల్లలు [illegible] యోగ్యతకు ఏనికి రావడములేదు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కొందరు తలిదండ్రులు మొర పెట్టుకోగా అవిమాకు సంబంధము లేదన్నట్లుగా చెపుతున్నారు. ఇక ప్రయివేటు పాఠశాలలూ కళాశాలల వాతావరణము దుర్గంధ భూయిష్టమగుచున్నది. ఆ యా పాఠశాలల కమిటీల కార్యదర్శులు నిర్వాహకులూ టీచర్ల డిగ్రీలుకాక, యెంత తీసమిస్తే అంత తీసుకోవాలి. యెంత సేపు పనిచేయమంటే అంత సేపు చేయాలి. యేమిచేయమంటే అవి విధిగా చేయాలి. యెవరిని ప్యాను చేయమంటే వారిని చేయాలి వద్దంటే ఫేలుచేయాలి. వారిమాటల జవదాటే బృందాలకు తక్కువమే ఉద్యోగ బహిష్కృతుల నోటీసులు. చందాలను యీ సంస్థలకిచ్చిన వారికినీయీసంస్థల కమిటీలలో స్థానంలేదు. అవి పుట్టిన వాడుండిన కమిటీ నేతలే నేటికీ ఎప్పటికీ చిరంజీవులు. తమకు నచ్చిన నకరు విద్యాలయాలలో పనిచేసే వారికి ప్రజల చందాలనుండి వేలరూపాయల ఉమ్మతులభవనాలు. ఫీసిచ్చుకుండిన విద్యార్థుల ప్రవేశమప్పటి డిపాజిటు కూడ చందాల క్రింద స్వాహా అవుచున్నవి. అడిగిన విద్యార్థుల ట్రాన్స్ఫరు సర్టిఫికెట్లులో లెదిరింపులు, కండక్టు విషయంలో వ్యతిరేకాభిప్రాయాల లెదిరింపులు యీ విధంగా తలవెంట్రుకలన్నీ దొప్పాయిలూ విద్యా వ్యాపారాలు నిర్భయింగా జరుగుచున్నవి.

స్థానికంలోని కాంగ్రెస్ సంస్థ ఇకగతించినట్లే. అందులోని వారంతా పైరవీల ఉద్యోగులైనవారు ఉద్యోగుల లేకసారాలతో ప్రజల కూడగట్టుకొని నాయకత్వాలను ప్రదర్శిస్తున్నారు.

ప్రజలు ప్రభుత్వానికి తెలుపుకొన్నచో ముందిక్కడికి విచారణకు వచ్చే అధికారుల ఆగమనం తెల్పి రావడం జరుగడంతో అన్నీ చక్కబడి వచ్చిన అధికారి సోరుతియ్యగా అయి వెళ్ళుతున్నారు- ప్రభుత్వం కళ్ళుతెరవాలని గద్వాల ప్రజల ప్రార్థన-

ఒక గద్వాల పౌరుడు.

వెండి, బంగారు ధరలు

నముచార్లి రాఘవులుగారిచంద్రయ్య ఫోన్ నెం. 489)

హైదరాబాద్, జూన్ 22

బంగారం 10 గ్రాం	125-50
ఆర్నోక్ ఫిన్	125-75
నవరసు	98.00
వెండి(100)	218-00
వెండిచిల్లర	2-10

భూమిశిస్తు హెచ్చింపు అనౌచిత్యం

శ్రీ ఉమ్మెత్తల శేషవరావు ప్రకటన

హైదరాబాదు, జూన్ 24

రాష్ట్ర ప్రభుత్వము తలపెట్టిన రెట్టింపు భూమిశిస్తువిధానము సమంజసంగా లేదు చిత్తుబిల్లులోని ప్రతిపాదనలు క్లిష్టపరిస్థితులలో అపధర్మంగా తోచినట్టు కనబడుచున్నవి. గ్రామాలు భూములలోను నర్నిహిత సంబంధము గలిగి రైతుల కష్టసుఖాలు స్వయముగా యెరిగిన మంత్రులందే గ వించబడిన యీ శిస్తు హెచ్చింపు విధానముపై ఆక్షేపించడము కష్టతరముగా నున్నదిఅని శ్రీ ఉమ్మెత్త శేషవరావుగారు తెలుపుచున్నారు. వారిప్రకటనలో ఇంకా ఇలా కలదు:-

రైతుల స్థితిగతులు బాగుపడినవని పంటలు, ధరలు పెరగడమువల్ల శిస్తు హెచ్చించడము న్యాయమని చెప్పబడుచున్నది. ఉత్పత్తిలో ఇమ్ముడి పెరుగలేదు ధరలు పెరుగుటతోపాటు వ్యవసాయపు పెట్టుబడి పెరిగినది.

శిస్తును రొక్కములో తీసుకొనుపద్ధతి అక్కరుపాడుపా కాలమునాటి నుంచి ప్రారంభమైంది అంతకు పూర్వము పండిన పంటలో కొంత భాగము వస్తురూపములో శిస్తు తీసుకోబడుచుండేది- అతివృష్టి అనావృష్టి మరి ఇతర ఈతిబాధలననుసరించి రైతులు నగదురూపములో శిస్తు నివ్వడాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిరి- రొక్కం పద్ధతి తర్వాతనే రైతు ఋణగ్రస్తుడయ్యెను, ఇప్పటివరకుపండిం చినముడి సరకుకు సరియగు ధర రావడం లేదు- ఇదిబహువిచిత్రపరిస్థితి. తీరేదికాదు. తీర్చేవారు లేరనిచెప్పవచ్చును-

భూమిశిస్తు హెచ్చింపువల్ల చిన్నకారు రైతులు బాగుపడజాలరు- భూదానములో ఇవ్వబడిన భూములు సాధారణముగా వ్యయముగా నేద్యం చేసే బీదలకే ఇవ్వబడినవి. అయినప్పటికి వారు భూములు అమ్ముకుంటున్నట్టు వార్తలు వచ్చుచున్నవి. ధనలోపమే భూములు అమ్మడానికి కారణము. తకావీలు, ఇతర అనుకూలములు చిన్నకారు రైతులకు అందడం అనేది కల్ల- కాబట్టి శిస్తు హెచ్చింపువల్ల చిన్నకారు బీదరైతులు భూములనే పోగొట్టుకుంటారు-

పెద్దభూస్వాములు శిస్తుహెచ్చింపువల్ల భూములను అమ్ముకోవడమే ప్రారంభిస్తారు. కారణమేమిటంటే వారిక్రిందగల రైతులు హెచ్చింపు శిస్తుకు ఇమ్ముడి, ముమ్ముడిముసాఖాలు కొనుక్కునివ్వలేరు. ఇందువల్ల వారుపెట్టుబడిపెట్టి భూములను బాగుచేసే ప్రవృత్తిలో నుండరు-మధ్యతరగతి రైతాంగము పెంపొందుటకు వారు బాగాఋణగ్రస్తులై యున్నారు. వారు ధైర్యముతో భూములుకొని పెట్టుబడిపెట్టడానికి పూనుకొనరు యీ భారదాల వల్ల శిస్తుహెచ్చింపువే ప్రస్తుత పరిస్థితులలో ఉత్పత్తి పెరుగుతుందని కాన లేక రైతు బాగుపడగలడని కాని చెప్పే వీలులేదు ఇప్పుడున్న పెద్దభూస్వాములు అమ్ముకముద్వారా కొంత భూమిని విభాగించడము మాత్రము జరుగుతున్నది. అది ఎంచదగిన విషయము కాదు.

సామాన్యముగా శిస్తును విధించే పద్ధతి భూమిని, పంటను బట్టి ఉంటుంది- చిత్తుబిల్లులో చేయబడిన ప్రతిపాదనలు యీ దృష్టిలో చేయబడలేదు- మెట్టభూమిశిస్తు ఎకరమునకు ఒక రూపాయకు తక్కువ ఉండరాదని ఇదే విధముగా మాగాణి భూముల శిస్తు నిర్ణయించడము జరిగినది- 1932 బడ్జెటును, మూడవ పంచవర్ష ప్రణాళికను పూర్తిచేయుట తప్ప వేరే యే ఉద్దేశ్యం లేదనుటకు యీ శిస్తు నిర్ణయాలే నిదర్శనం. అపధర్మంగా యీ ప్రయత్నం చేయబడినదంటే యేదో ఒకరూపంలో రైతులు సంవత్సరం రెండు సంవత్సరములు యీ భారమును మోయవచ్చును. భరించడము వ్యాయమే-ఇంతకుతప్ప, ఇతర యే దృష్టితో కూడా ప్రతిపాదించబడిన హెచ్చింపు శిస్తు పద్ధతి సమర్థనీయము కాదు. భవిష్యత్తులో అనర్థకారి కూడ కాగలదు-

పొరుగు రాష్ట్రాలగు మైసూరు, మహారాష్ట్ర, మద్రాసులలో భూమిశిస్తు హెచ్చింపు సూచనలు యీ విధముగా చేయబడలేదు- కృష్ణా, గోదావరి డెల్టా క్రింది భూములు మా దిరిమిగతా భూములుఉండజాలవు ఆంధ్ర, తెలంగాణ మెట్టభూములలో కొంత సామ్యమున్నది- ఇందువల్ల మెట్టభూముల వరకు శిస్తును యేకరూపములో సమన్వయము చేయవచ్చును. కాని తెలంగాణములోని మాగాణి భూములశిస్తుఇప్పటికే చాలా హెచ్చుగా నున్నది- ఆంధ్రలో మాగాణి భూముల శిస్తు సగటున యకరమునకు రు 11 లు ఉండగా, తెలంగాణములో రు 22 వరకు ఉన్నట్టు తెలియుచున్నది. ఇది యచార్థమగుచో తెలంగాణ మాగాణి భూములమీద శిస్తును హెచ్చించడము న్యాయము కాదు- సముచితమగు సవరణలు చేయడమే అవసరము-

క్రమశిక్షణ నలవర్చుకొండి

విద్యార్థుల సభలో కాంగ్రెసు అధ్యక్షుని హితవు

హైద్రాబాద్, జూన్ 24

కష్టపడి సంపాదించుకొన్న దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికి అందరూ స్వాధీనధుతై ఉండాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్-చీనా దేశాలు భారత దేశ సరిహద్దులలో శాంతి భద్రతలకు భంగము వాటిల్ల చేయుటకు బహిరంగ ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

నిజాం కాలేజీలో నిన్న సాయంత్రము జరిగిన కళాశాలల విద్యార్థుల సభలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ దేశానికి స్వతంత్రం సంపాదించుకోవడానికి పూజ్య బాపూజీ నాయకత్వాన జరిగినకృషిని నాటి పరిస్థితులను ప్రస్తావించి భారత దేశ రక్షణకు, దేశప్రగతిని సాధించుటకు జరిగే కృషిలో పాల్గొనుటకు యువకులు విద్యార్థులు క్రమశిక్షణ నలవర్చుకోవాలని హితవు చెప్పారు సభలో శ్రీ సంజీవయ్యకు యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థుల తరపున పూలమాలలు వేయబడినవి. సభకుహాజరైన ప్రముఖులలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ కొండాలక్ష్మణ్, శ్రీ వల్లూరి బసవరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ డి. ఎస్. రెడ్డి నిజాంకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రఘునాథన్ ప్రభృతులుకలరు.

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో ఇంకా దేశ పంచవర్ష ప్రణాళికలను గురించి అభివృద్ధి పథకాల అమలు ద్వారా సాధించిన ఫలితాలు వివిధ రంగాలలో ఆశించిన ప్రగతి లక్ష్యాలు గురించి వివరించారు. మతకుల భాషా కులతత్వ వాదుల పోకడను ఆయన నిశితంగా విమర్శించి జాతీయ ఐక్యతా సాధనకై జరిగే కృషికి దోహదము చేస్తున్న దేశములోని వివిధ రాజకీయ పార్టీలను అభినందించారు. తరువాత శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభలో ప్రసంగించారు. సభ ప్రారంభం కావడానికి ముందు శ్రీయుతులు కేశవరావు అభిషేకర్ కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతము చెప్పారు. శ్రీ జయపాల్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

రువాండా-ఉరుండిలోని బెల్జియం సైనికులు

ఒక మాసం రోజుల్లో తరలించాలని ట్రస్టీషిప్ కమిటీలో తీర్మానం

న్యూయార్కు, జూన్ 24

బెల్జియం రాజ్య సమితిధర్మపాలనక్రింద నున్న రువాండా-ఉరుండి జులై 1 న రెండు ప్రత్యేక రాష్ట్రాలుగా స్వాతంత్ర్యము పొందనున్నందున అచటినుండి ఒక మాసంలోగా తమ సైన్యాన్ని తొలగించాలని బెల్జియానికి గడువు నిస్తూ ఆఫ్రికా, ఆశియాదేశాలు 19 నిన్న ఒక ప్రతిపాదన చేశాయి. కాని స్వాతంత్ర్యానంతరం సైనికులు బాహుళనుండి కదలకూడదనిగూడా ట్రస్టీషిప్ కమిటీలో ఒక ముసాయిదా తీర్మానం ప్రవేశపెట్టబడింది.

స్వాతంత్ర్యానంతరం రువాండా, ఉరుండిఅని పిలువబడు యీ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు పరిపాలనలో సహాయపడేందుకు అతటి 9.0 బెల్జియం సైనికుల తరలింపు పర్యవేక్షణకు ఒక ప్రవీణుల సంఘాన్ని, ఒక ప్రతినిధి సమితి ప్రధానకార్యదర్శి యుథాంటీ అంపాలని తీర్మానములో సూచించబడింది. రెండు కొత్తరాష్ట్రాలలో అత్యవసర పరిస్థితుల పాడుకొనుటకు 20 లక్షల డాలర్లను మంజూరుచేయాలని తీర్మానంలో సమితిని కోరబడింది.

గురువారంనాడు సమితి సర్వసభ్య సమావేశం సమాప్తి

స్టీరింగ్ కమిటీ సూచనకు సమితి ఆమోదం

న్యూయార్కు, జూన్ 24

ప్రస్తుతం జరుగుచున్న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాన్ని వచ్చే గురువారం పూర్తిచేయాలని నిర్ణయమైంది, సమితి సర్వసభ్య సమావేశం యీనిర్ణయం చేయుటకు ముందు ఉదయం 21 దేశాలతోగూడిన స్టీరింగ్ కమిటీ సమావేశమై సూచనచేసింది.

.....

సిద్దిపేట మున్సిపల్ వార్డు ఉపయెన్నిక

హైదరాబాద్, జూన్ 24

సిద్దిపేట మున్సిపాలిటీకి చెందిన 14 వ నియోజక వర్గంలో వచ్చేఆగస్టు 8 వ ఉపయెన్నిక జరుగుతుంది- ఈ యెన్నికలో పోటీచేయ అభ్యర్థులు నామినేషన్లు దాఖల్ చేయుటకు యీ నెల 25 వతేదీకి ఆఖరుగడువుగా నిర్ణయించబడినది. నామినేషన్ల పరిశీలన యీ నెల 27 వ జరుగుతుంది- నామినేషన్ల ఉపసంహరణకు వచ్చేనెల 2 వ తేదీ ఆఖరు గడువుగా పేర్కొనబడినది.

షోంబే వర్గానికి కేంద్రంలో పదవులు

కాంగో ప్రధాని అదౌలాచే షోంబేకు లేఖ

లియోపోల్డ్విల్లే, జూన్ 24

కటాంగా కరెన్సీ, నాణెములను కాంగో కరెన్సీ, నాణెములతో కలిపివేయు నిమిత్తం ఒకకమిషన్ నేర్పాటు చేయుటకు ఒడంబడిక కుదిరిందని కాంగో ప్రధానిఅదౌలా ప్రెసిడెంటు షోంబే ప్రకటించారు-

రెండు సంవత్సరాల క్రితం కాంగో నుండి విడిపోయిన కటాంగాను తిరిగి విలీనం చేయుటకు ఒకమాసం చర్చల తర్వాత ప్రకటింపబడిన నిన్నటి కమిషన్ వాల్గవది. ప్రస్తుతానికి కటాంగా కరెన్సీని అమల్లో యుంచాలని కటాంగాకున్న కోరికకు కేంద్ర ప్రభుత్వం గట్టి వ్యతిరేకత కనబరచలేదని అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసింది కమిషన్ బృందమితి నిపుణులు నాయకత్వం వహిస్తారు,

కాంగోలో ఆర్థిక క్లిష్టతను తగ్గించు ప్రయత్నాలు అదౌలా చేయుచున్నాడు, జూన్ 30 న మంత్రుల సంఖ్యను 18కి స్టేట్ కార్యదర్శుల సంఖ్యను నాలుగుకు అదౌలా తగ్గించనున్నట్లు కాంగో వార్తాసంస్థ ప్రకటించింది. ప్రస్తుతం మంత్రివర్గంలో 42 గురు మంత్రులు స్టేట్ కార్యదర్శులున్నారు. షోంబే కోనాకట్ పార్టీకి మూడు పదవులు యీయవచ్చునట. కేంద్ర ప్రభుత్వాన్ని అంగీకరిస్తూ షోంబే నామినేషన్లను పంపినచో జూలై 1వ తేదీకి పూర్వమే కటాంగాకు ప్రాతినిధ్యమిస్తానని అదౌలా వ్రాశాడట.

రాయల్టీలను కాంగో కేంద్రప్రభుత్వాని కిచ్చినచో కటాంగాలో రాగి ఉత్పత్తిని ఆపివేస్తామని కటాంగా విదేశీయాంగ మంత్రి ఇవార్ప్టే కింబా మొన్న తెలిపారు.

ఆస్పత్రులలో అత్యవసర ప్రమాద సర్వీసులు

అభివృద్ధిపరచేందుకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 24

ఢిల్లీలోను ఇతర పెద్ద నగరాలలోనుగల ఆస్పత్రులలోగల అత్యవసర మరియు ప్రమాద సర్వీసుల అభివృద్ధి పరచేందుకు తగు సూచనలు చేయ భారత ప్రభుత్వం ఒక కమిటీని వేసింది.

హెల్త్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్. జలగులవాలా ఈ కమిటీ చైర్ మెన్, సభ్యులు ఆరోగ్య మంత్రాంగ డిప్యూటీ సెక్రెటరీ ఎ. ఎస్. బాగేల్, వాయుధ దళాల వైద్య సౌకర్యాల కన్సల్టెంట్ సర్జన్ డైరెక్టర్ జనరల్ బ్రిగేడియర్ ఎ. టి. జోసెఫ్, కర్నల్ ఆర్. డి. అయ్యర్, డాక్టర్ జాకబ్ బాండె డాక్టర్ ఎమ్. జె. హెచ్. రైటర్.

హంతకుని అరెస్టు

ఆగ్రా, జూన్ 24

బొంబాయిలో ఈ నెల మొదటి భాగంలో హత్య చేయబడిన సింధీ స్త్రీ ఇంట పనిచేసే నౌకరు ప్రతాప్ సింగ్‌ను పోలీసులు ఇక్కడ అరెస్టు చేశారు.

ప్రతాప్ సింగ్‌కు ఈ హత్యతో సంబంధం ఉన్నది. ఈతను తాను బొంబాయినుండి ఆగ్రాకు షేమంగా చేరినటుల ఒక మిత్రునికి వ్రాసిన లేఖ వల్ల పోలీసులు ఈతని ఆచోకి తెలుసుకొని అరెస్టు చేశారు.

.....

పశ్చిమ ఇరియన్‌లో ఇండొనీషియా సైనికులు

మరికొంతమంది దిగినటుల వార్త

హోలెండియా, జూన్ 24

ఇండొనీషియా గాలిగుమ్మటం సైనికులు ఆస్ట్రేలియన్ పాపువా సరిహద్దుకు 40 మైళ్ళ సమీపంలో దిగినటుల నేడు డచ్ ప్రభుత్వం ప్రకటించింది-

దాదాపు వందకుపైగా ఇండొనీషియన్ పారాట్రూపర్లు మెరాకెవద్ద దిగారు. అక్కడికి డచ్‌వారు నిమానాలలో తమసైనికుల పంపారు.

.....

కండక్టర్లు-డ్రైవర్లసమ్మె

నిజామాబాద్ ఆర్. టి. సి. డిపోలో

హైదరాబాద్, జూన్ 24

నిజామాబాదులోని ఆర్. టి. సి. బస్సుడిపో డ్రయివర్లు, కండక్టర్లంతా జగిత్యాల పోలీసు సబ్ఇన్స్పెక్టర్ ప్రవర్తనకు వ్యతిరేకంగా నిన్నటినుండి సమ్మెజరుపుతున్నారు- ఈ పోలీసు ఇనస్పెక్టర్ పై చర్యతీసుకొనబడేవరకు వీరిసమ్మె కొనసాగగలదట.

ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు కుట్రపన్నినవారిపై కేసు

నిలోన్ న్యాయమంత్రిచేదాఖలు

కొలంబో, జూన్ 24

నిలోన్ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు కుట్రపన్నారను అభియోగముపై జనవరి, ఫిబ్రవరి మాసాలలో అరెస్టు చేయబడిన ఉన్నత పోలీసు, సైనిక అధికారులు, పౌరులు పెక్కుమందికి వ్యతిరేకముగా ప్రభుత్వపక్షాన నిలోన్ న్యాయమంత్రి శ్రీ సాం పి. సి. ఫెర్నాండో నిన్న కేసు దాఖలు చేశారు.

మంత్రి దాఖలు చేసిన కేసులో 24 గురిపై సంబంధాలు చేయబడింది నిర్బంధములోనున్న 80 మందిలో 4 గురు ప్రభుత్వ సాక్షులుగా మారారు. విచారణ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమక్షములో జరుగుతుంది.

బొంబాయి-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్

ఫైర్ బాక్స్‌లో లోపంవల్ల డ్రైవర్‌కు, క్లీనర్‌కు గాయాలు

దేవ్‌ఘర్, జూన్ 24

88 డౌన్ బొంబాయి, హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ ఇంజను పైరు బాక్స్‌లో ఏర్పడిన లోపంవల్లమంటలు బయటికివచ్చి ఈ రైలు డ్రైవరు మరియు క్లీనరుకు తీవ్రమైన బొబ్బలెక్కి గాయపడినారు.

జస్టిస్టేషన్ నుండి గత శుక్రవారం ఈ రైలు 14 కి॥ మీటర్ల దూరం వచ్చిన తర్వాత ఈప్రమాదం జరిగింది. డ్రైవరు ఫైర్ మెన్ ఇద్దరు ఇంజను నుండి క్రిందపడగా డ్రైవరుయొక్క ఒక కాలు విరిగింది. ఫైర్ బాక్స్ లోపంవల్ల ఆటోమేటిక్‌గా పనిచేసే వాక్యూమ్ బ్రేక్ ఇంజనును పనిచేయకుండా ఆపివేసింది. మధుపూర్ నుండి మరో ఇంజను పంపబడిన తర్వాత రైలు నిర్ణీత స్థానానికి తెలబడింది-

.....

హుసేన్‌సాగర్‌లో శవం

హైదరాబాద్, జూన్ 24

హుసేన్‌సాగర్ చెర్వులో ఒకపురుషునిశవంచెర్వుపట్టవద్దతేలుతూ కాన్పించింది- సాయం సమయమైనందున ఈ శవాన్ని బయటికి తీయడం ఇప్పుడు సాధ్యం కాలేదు- రేపుఉదయం తీయబడగలదు.

టెలిఫోన్ వినియోగదార్ల సంఘ సమావేశం

హైదరాబాద్, జూన్ 24

టెలిఫోన్ వినియోగదార్ల సంఘ సర్వసభ్య సమావేశం వచ్చే నెల 8 వ తేదీ ఉదయం 8 గంటలకు ముషీరాబాదులో జరుగుతుంది. మాజీ శాసన సభ్యులు శ్రీ అంబాదాస్ రావు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఘోరమైన అగ్ని ప్రమాదం

హైదరాబాద్, జూన్ 24

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు తాలూకా రామసింగవరం గ్రామంలో ఈనెల 18న జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో ఒకలక్ష పదివేల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.



వ్యవసాయోత్పత్తి పెంచడానికి మానవశ్రమకు తోడుగా తగు వ్యవసాయ పరికరాలు వలెముట్లు అవసరం. శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం అభివృద్ధిచేయబడటంతోపాటు విద్యుచ్ఛక్తితో నడచే బంపులు డీసెల్ ఇంజనులు ట్రాక్టర్లు ప్రవేశపెట్టబడుతున్నవి-

పై చిత్రంలో పశువులకు వేసే చొప్పదోసేందుకు వాడే దేశీమిషను- దిగువ చిత్రంలో న్యూఢిల్లీలోని పుసా ఇన్‌స్టిట్యూట్ తయారుచేసిన క్రొత్తమిషన్ చూపబడింది-

నేటి సమాజానికి ప్రతిబింబం!

"కలిమిలేములు కావడికుండలు" అను సామెతనురూపిస్తూ అనేక తరహాల మనుషుల బాగోగులు తెలిపే చిత్రం

నవశక్తి ఫిలిమ్స్ వారి:

కలిమిలేములు

దర్శకుడు: గుత్తా రామినీడు.
సంభాషణలు: టి. గోపీచంద్
సంగీతం: అశ్వత్థామ
నిర్మాత: జయదేవ్

తారాగణం:- నాగేశ్వరరావు, గుమ్మడి, కృష్ణకుమారి, బి. వరలక్ష్మి, పద్మనాభం, రమణారెడ్డి, బాలసరస్వతి, ప్రభాకరరెడ్డి.

హిందీతార:- "మిసూముంతాజ్" నృత్యం.

సాగర్ (హైదరాబాద్) అజంతా (సికింద్రాబాద్)

నేటినుండి రోజూ 3 ఆటలు: సా॥ 2-30, 6-00, 9-30 గం॥

మరియు

లక్ష్మి - వరంగల్ ప్రభాత్ - ఖమ్మంమెట్టు

—వాణి రిలీజ్.

4 వ సంయుక్త వారం!

జెమినీ ఫిలిమ్స్ వారి:

మురిపించే మువ్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

దీపక్ మహల్ హైదరాబాద్ చిత్రా సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

—నవయుగ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M A. for the Golkonda Publaction Ltd Golkonda Printing Press Hyderabad (A.P)

ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు కుట్రపన్నినవారిపై కేసు

నిలోన్ న్యాయమంత్రిచేదాఖలు

కొలంబో, జూన్ 24

నిలోన్ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు కుట్రపన్నారను అభియోగముపై జనవరి, ఫిబ్రవరి మాసాలలో అరెస్టు చేయబడిన ఉన్నత పోలీసు, సైనిక అధికారులు, పౌరులు పెక్కుమందికి వ్యతిరేకముగా ప్రభుత్వపక్షాన నిలోన్ న్యాయమంత్రి శ్రీ సాం పి. సి. ఫెర్నాండో నిన్న కేసు దాఖలు చేశారు.

మంత్రి దాఖలు చేసిన కేసులో 24 గురిపై సంబంధాలు చేయబడింది నిర్బంధములోనున్న 80 మందిలో 4 గురు ప్రభుత్వ సాక్షులుగా మారారు. విచారణ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమక్షములో జరుగుతుంది.

6 వ మహత్తర వారం

విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.

ప్రభాత్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

వసంత్ టాకీస్ లో హెచ్చు తరగతి అడ్వాన్సు బుకింగ్.

8 వ వారం:

రామా మోహన్
వరంగల్ నిజామాబాద్

—విజయ విడుదల.

18వ సంయుక్త వారం

బాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, జమున, వి. రంగారావు, జానకి, వాణశ్రీ, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి.

నిర్మాత:- సి. సుందరం.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు,

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీ ఫిలిమ్స్ విడుదల.